www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 03 సంచిక : 346 పేజిలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com గురువారం 26 - 03 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool




భాగ్యనగరంలో ప్రయాణికులకు ఆర్టీసీ శుభవార్త
పెట్రోల్, డీజిల్ కొరత నేపథ్యంలో మెట్రో, ఏసీ డీలక్స్ బస్సుల్లో 30 శాతం రాయితీ

## సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి లోకేశ్ సాదర స్వాగతం

- పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల కుమార్తె వివాహ వేడుక
- హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- గుంటూరులో జరిగిన వేడుకలో పలువురు రాజకీయ ప్రముఖుల సందడి



**గుంటూరు :** టీడీపీ సీనియర్ నేత, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుక గుంటూరులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన ఈ వేడుకలో ఇరు రాష్ట్రాల నేతలు పక్కపక్కనే కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబసభ్యులతో కలిసి వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి నారా లోకేశ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి నూతన వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్‌లను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి, వైవాహిక జీవితం - మిగతా 2 లో

## పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష

- పర్యాటకుల కోసం హోటల్ గదులు, హోమ్ స్టేలను పెంచండి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పర్యాటకులు మరింత పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్న ముఖ్యమంత్రి
- కారావాన్ పార్కులు, టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు
- పర్యాటక ప్రోత్సాహకానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ



**అమరావతి :** రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని - మిగతా 2 లో

# రాజధాని అమరావతికి చట్టబద్ధత


- 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- రాజధాని అమరావతికి చట్టబద్ధతతో పాటు చట్టభద్రత కలిగించే దిశగా వడివడిగా అడుగులు
- అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయనున్న అసెంబ్లీ
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం
- అమరావతిని ఏపీ రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది
- శనివారం (28/3/2026) రోజున ఇందుకోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు




**అమరావతి :** రాజధాని అమరావతికి చట్టబద్ధతతో పాటు చట్టభద్రత కలిగించే దిశగా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇందుకోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపించేందుకు ఈనెల 28న రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అమరావతిని ఏపీ రాష్ట్ర రాజధానిగా - మిగతా 2 లో

## పశ్చిమాసియా ఉద్రిక్తతల వాస్తవాలు వివరించనున్న కేంద్రం

- హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన కీలక భేటీ
- పశ్చిమాసియా సంక్షోభంపై చర్చించేందుకు కేంద్రం అఖిలపక్ష సమావేశం
- భారత్‌పై ఆర్థిక, భద్రతాపరమైన ప్రభావంపై పార్టీలకు వివరించనున్న ప్రభుత్వం
- కేవలం వివరణ కాదు, పూర్తిస్థాయి చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్న విపక్షాలు
- కేరళ పర్యటన కారణంగా సమావేశానికి హాజరుకాలేనని తెలిపిన రాహుల్ గాంధీ



**ఢిల్లీ :** పశ్చిమాసియాలో రోజురోజుకు ముదురుతున్న సంక్షోభం భారత్‌పై చూపే ఆర్థిక, భద్రతాపరమైన ప్రభావాలపై ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కీలక అంశంపై రాజకీయ పార్టీలకు వాస్తవ పరిస్థితిని వివరించి, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన ఈరోజు సాయంత్రం అఖిలపక్ష సమావేశం - మిగతా 2 లో

## రష్యా నుంచి భారత్‌కు 60 మిలియన్ బ్యారెళ్ల చమురు

- వచ్చే నెలలో డెలివరీ
- దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం చర్యలు
- అమెరికా మినహాయింపుల నేపథ్యంలో రష్యా నుంచి కొనుగోలు చేసిన రిఫైనరీలు
- ఇరాన్ చమురును కూడా కొనుగోలు చేసిన భారత్ రిఫైనరీలు



2 లో

## ఇరాన్‌పై 15,000 బాంబులు 3 వేల లక్ష్యాలపై దాడులు

- ఇజ్రాయెల్
- యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఈ బాంబులు వేశామని వెల్లడి
- గత జూన్ సంఘర్షణ కాలం నాటితో పోలిస్తే నాలుగు రెట్లు బాంబులు వేశామని వెల్లడి
- ప్రకటించిన ఇజ్రాయెల్ మంత్రి కాట్జ్


2 లో

## రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి



- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు సవాల్
- మళ్లీ సీఎం అవుతానని రేవంత్ కలలు కంటున్నారని హరీశ్ ఎద్దేవా
- బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని వ్యాఖ్య
- కాంగ్రెస్ పార్టీ అందరినీ మోసం చేసిందని విమర్శ
- నియోజకవర్గాల పునర్విభజన వల్ల బీఆర్ఎస్ కే మేలు జరుగుతుందన్న హరీశ్

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు - మిగతా 2 లో


2 లో

## హైదరాబాద్‌లో వడగళ్ల వాన

- రంగారెడ్డి జిల్లాకు రెడ్ అలర్ట్
- వనస్థలిపురం, హయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన
- హైదరాబాద్, మేడ్చల్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- ఘట్‌కేసర్, అన్నోజిగూడ, నారపల్లిలో భారీ వర్షం

# తెలంగాణలో ఇంధన కొరత లేదు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఇంధన ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్ల 'నో స్టాక్' బోర్డులు
- ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్ల బోర్డులు వెలిశాయన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి
- క్యాన్లు, డబ్బాల్లో ఇంధనం నింపుకుంటే చర్యలు తీసుకుంటాం
- తెలంగాణలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదన్న మంత్రి ఉత్తమ్
- పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో అపోహలు వద్దని ప్రజలకు విజ్ఞప్తి
- తెలంగాణలో వచ్చే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం



**హైదరాబాద్ :** ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్లే బంకుల్లో నో స్టాక్ బోర్డులు వెలిశాయని, గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందిలేదని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మవద్దని కోరారు. చమురు కంపెనీలు కూడా సరిపడా నిల్వలు ఉన్నట్లు చెబుతున్నాయని అన్నారు. అసెంబ్లీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. తెలంగాణ - మిగతా 2 లో

# సంపాదకీయం

## అడకత్తెరలో గల్ఫ్ దేశాలు!

ఇరాన్ మీద అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధం గల్ఫ్ దేశాలకు ఒక బాధాకరమైన వాస్తవం. ఆ యుద్ధం గల్ఫ్ దేశాలు కోరుకున్నది కాదు. తమ ప్రాంతంలో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని ఈ దేశాల్లో కొన్ని అమెరికాను గట్టిగా హెచ్చరించాయి కూడా. కానీ అమెరికా ఎప్పటిలాగే తన గల్ఫ్ మిత్ర దేశాల మాటను పెడచెవిన పెట్టి, ఇజ్రాయెల్ అనుకూల ఎజెండాకే మొగ్గుచూపింది. దశాబ్దాలుగా, ఈ గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ (జీసీసీ) దేశాలు అస్థిరస్థితిలోనే ఉన్నాయి. ఇరాక్ యుద్ధం ప్రభావం నుంచి అవి నేటికీ పూర్తిగా కోలుకోలేదు. సద్దాం హుస్సేన్‌ను అధికారం నుంచి తొలగిస్తే షియా ప్రజలు ఎక్కువగా ఉన్న ఇరాక్ క్రమంగా ఇరాన్ ప్రభావంలోకి వెళ్లిపోయే ప్రమాదం ఉందని సౌదీ అరేబియా నాయకులు నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌కు నచ్చచెప్పడానికి చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఇప్పుడు ఈ గల్ఫ్ దేశాలు కొన్ని దశాబ్దాలుగా భయపడుతూ వచ్చిన పరిస్థితే నిజమయ్యింది. తొమ్మిదికోట్ల జనాభాతో అనేక జాతులతో కూడిన ఇరాన్ అస్థిరత అంచులకు చేరుతున్నది. సున్నీ ఆధిపత్యం ఉన్న అరబ్ దేశాలకూ షియా దేశమైన ఇరాన్‌కూ మధ్య ఈ ఉద్రిక్తతలకు మతపరమైన కారణాలు క్రీ.శ. 7వ శతాబ్దంలోనే మొదలయ్యాయి. మహమ్మద్ ప్రవక్త తర్వాత నాయకత్వం ఎవరికి దక్కాలి అనే ప్రశ్నతో ఈ విభేదాలు మొదలయ్యాయి. సరైన వారసుడు ఇమామ్ అలీ అని నమ్మిన అనుచరులను 'షియత్ అలీ' ('షియా') అని పిలుస్తారు. ఆయన కుమారుడు ఇమామ్ హుస్సేన్ కర్బలావద్ద క్రీ.శ.680లో యాజిద్ సైన్యం చేతిలో మృతి చెందడం ఈ విభేదాన్ని ఇంకా తీవ్రతరం చేసింది. దీంతో సున్నీలకు ('సున్నహ్' సంప్రదాయాన్ని అనుసరించేవారు), షియాలకు మధ్య దూరం మరింత పెరిగింది. 16వ శతాబ్దంలో సఫావిద్ సామ్రాజ్య పాలనలో ఇరాన్ అధికారికంగా 'ట్వెల్వర్ షియా' దేశంగా మారింది. షియా ప్రజలు ఇరాక్, అజర్‌బైజాన్, బహ్రెయిన్, సిరియా, లెబనాన్, యెమెన్, సౌదీ అరేబియా, ఇండియా, పాకిస్థాన్ దేశాలలో కూడా గణనీయంగా నివసిస్తున్నారు. షియాసున్నీల మధ్య వైరం 20వ శతాబ్దం దాకా కూడా కొనసాగింది. సౌదీ అరేబియా, ఇరాన్ దేశాలూ రెండూ ఇస్లాం సామ్రాజ్య ('ఉమ్మా') నాయకత్వం కోసం పోటీ పడ్డాయి. సౌదీ అరేబియా జీసీసీ దేశాలకు నాయకత్వం వహిస్తూనే, 57 దేశాలతో కూడిన 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్' (ఓఐసీ) దేశాల్లో కూడా కీలక హోదా సాధించింది. ముఖ్యంగా ఇరాన్ ప్రభావాన్ని నిలువరించే దిశగానే దాని ఈ ప్రయత్నాలన్నీ కొనసాగాయి. మరోవైపు, 1979 విప్లవం తర్వాత ఇరాన్ పలు ముస్లిం సమస్యలతో పాటు పాలస్తీనా సమస్యను కేంద్రంగా చేసుకుని వాదిస్తూ ఇస్లాం సామ్రాజ్య నాయకత్వ స్థానంలో తనను నిలుపుకునే ప్రయత్నం చేసింది. సున్నిషియా ఉద్రిక్తతలు ఆ ఇరుపక్షాల జనాభా సమాన స్థాయిలో ఉన్న ఇరాక్, లెబనాన్, సిరియా, యెమెన్ దేశాల్లో తరచుగా చెలరేగాయి. సౌదీ అరేబియా ఇరాన్‌లు ఎక్కడా ప్రత్యక్షంగా యుద్ధం చేసుకోకపోయినా, ఈ సున్నీషియా ఉద్రిక్తతలు చెలరేగిన దేశాల్లో భిన్న పక్షాలకు మద్దతు ఇస్తూ పరోక్ష యుద్ధాలు చేశాయి. జీసీసీ దేశాల్లో అమెరికా సైనిక స్థావరాలు ఉండటం కూడా ఇరాన్‌కు కోపం తెప్పిస్తున్న మరో ముఖ్యమైన అంశం. తమ దేశాన్ని కట్టడి చేసేందుకే అమెరికా ఈ వ్యూహాన్ని పాటిస్తున్నదని ఇరాన్ నమ్మకం. ప్రస్తుత యుద్ధానికి మూల కారణం పాలస్తీనా అంశంపై ఇరాన్‌ఇజ్రాయెల్‌ల మధ్య రాజుకున్న వైరమే. ముస్లిం సామ్రాజ్యం ('ఉమ్మా')పై ఆధిపత్యం కోసం తన ప్రయత్నాల్లో భాగంగా పాలస్తీనా అంశంపై ఇరాన్ మాట్లాడుతూ వచ్చింది. ఈ విషయంలో ఇరాన్ వాదనలనూ, దాని అణ్వాయుధ లక్ష్యాలనూ ఇజ్రాయెల్ తన ఉనికికే ముప్పుగా భావించింది. 2023 అక్టోబర్ 7 దాడుల తర్వాత హమాస్, హెజ్‌బొల్లాలను ఇజ్రాయెల్ అణచివేయడంతో ఆగకుండా, ఇరాన్ వైపు కదలింది. ఇరాన్ మీద పైచేయి సాధించడానికి ఇదే అదనుగా భావించింది. ఈ ఘర్షణ జీసీసీ దేశాల పాలిట ప్రమాదకరంగా మారింది. అమెరికాఇజ్రాయెల్ దేశాలకూ, ఇరాన్‌కూ మధ్య యుద్ధం జరుగుతుందనీ, దాని ప్రతికూల ప్రభావం తమ ప్రాంతంపై పడుతుందనీ ఈ దేశాలు ఎప్పటినుంచో భయపడుతున్నాయి. అమెరికాఇజ్రాయెల్‌తో దీటుగా ఇరాన్ ప్రతిదాడి చేయలేకపోవచ్చు. కానీ జీసీసీ దేశాల్లోని ప్రజాజీవనంపైన, వ్యాపారాలపైనా ఇరాన్ కలిగిస్తున్న నష్టం అపారం. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేస్తే అందుకు ప్రతిగా ఇరాన్ తమపై దాడి చేస్తుందని జీసీసీ దేశాలు ముందే అంచనా వేశాయి. ముఖ్యంగా తమ ప్రధాన ఆదాయ వనరులైన ఆయిల్, గ్యాస్ స్థావరాలపై దాడులు జరుగుతాయని అవి భయపడుతూనే ఉన్నాయి. హోర్ముజ్ జలసంధిని ముడి చమురు, గ్యాస్ ఎగుమతులకు పనికిరాకుండా చేయడమన్నది ఇరాన్ కీలక వ్యూహం. జీసీసీ దేశాలు ఆ విపత్తును ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్‌లు నిర్మించడానికి గతంలో ప్రయత్నించాయి, కానీ పూర్తిగా సఫలం కాలేదు. ఇరాన్ చిన్నచిన్న స్పీడ్‌బోట్లను గుంపులు గుంపులుగా ఉపయోగిస్తూ శత్రు నౌకలకు, చమురు ట్యాంకర్లకు నష్టం కలిగిస్తున్నది. యుద్ధంవల్ల నష్టాన్ని భరించే సామర్థ్యం ఇరాన్‌తో పోలిస్తే గల్ఫ్ దేశాలకు చాలా తక్కువ. ఆయిల్‌గ్యాస్ వ్యాపారాలు దెబ్బతిని, పర్యాటకుల రాక తగ్గి, షాపింగ్ మాల్సూ హోటళ్లూ ఖాళీ అయి, ఆ దేశాల్లో భద్రత లేదన్న చెడ్డపేరు పెరిగిపోతుంటే ఆ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. అలాగని ఇరాన్ పట్ల ప్రతీకారం తీర్చుకునే శక్తి కూడా వాటికి లేదు. ఈ విషయంలో అమెరికాని నమ్ముకుని ముందడుగు వేసే సాహసం అవి చేయలేవు. గతంలో ఆఫ్ఘానిస్తాన్, ఇరాక్ వంటి దేశాలతో ఘర్షణల సమయంలో తన మిత్ర దేశాలను నడిమధ్యలో వదిలేసిన చరిత్ర అమెరికాకు ఉంది. రేపు అమెరికా తోడు ఉండొచ్చు ఉండకపోవచ్చు, కానీ ఇరాన్ మాత్రం తప్పించుకోలేని వాస్తవంలా పొరుగునే ఉంటుంది. ఇరాన్ చెప్పడానికైతే తన దాడులు జీసీసీ దేశాల్లో ఉన్న అమెరికన్ స్థావరాలపై మాత్రమే అని అంటోంది. కానీ వాస్తవం వేరు. దుబాయ్, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా దేశాల్లోని నివాస ప్రాంతాలు, విమానాశ్రయాలపై ఇరాన్ డ్రోన్లు దాడి చేస్తున్నాయి. అలాగే ఖతర్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల్లోని ఆయిల్‌గ్యాస్ స్థావరాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎప్పుడో చెప్పలేం కానీ, ఏదో ఒక రోజు ఈ యుద్ధం ముగియక తప్పదు. అప్పుడు ఇజ్రాయెల్‌అమెరికా దేశాలు తమ గెలుపును చాటుకుంటూ వెళ్ళిపోవచ్చు. ఇరాన్ కూడా అంతే చేయచ్చు. కానీ అప్పటికే ఇరాన్‌కూ జీసీసీ దేశాలకూ మధ్య సంబంధాలు ఇకపై సరిదిద్దుకోలేనంతగా పాడైపోతాయి. అంతిమంగా, తమ ప్రమేయం ఏమీ లేకుండా ఈ యుద్ధంలో నష్టపోయేవి గల్ఫ్ దేశాలే!

# రాజధాని అమరావతికి చట్టబద్ధత

**మొదటిపేజీ తరువాయి** – ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది. శనివారం (28/3/2026) రోజున ఇందుకోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి తీర్మానం చేయనున్నారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. తదుపరి కేంద్ర కేబినెట్ ముందుకు ఈ అంశం వెళ్లే అవకాశం ఉంది. కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందిన తరువాత, ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ రాష్ట్ర విభజన చట్టంలోని 5(2)కి సవరణ చేసేందుకు కేంద్రం కొద్దిరోజుల కిందటే చర్యలు ప్రారంభించింది. దీనికి ఇప్పటికే న్యాయశాఖ ఆమోదముద్ర లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తర్వాత కేంద్ర మంత్రివర్గం ఆమోదించనుంది. ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. అక్కడ ఆమోదం తర్వాత ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజపత్రం విడుదల చేస్తారు.

**అమరావతి రైతులు ఉద్యమం :** విభజన తర్వాత ఏపీ రాజధానిగా అమరావతిని తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసింది. 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. అమరావతిపై వైఎస్సార్సీపీ నేతలు తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. రైతులను ఇబ్బంది పెట్టారు. అసలు అమరావతి అభివృద్ధి దిశగా ఎలాంటి చర్యలు అప్పటి ప్రభుత్వం తీసుకోలేదు. దీంతో అమరావతి రైతులు ఉద్యమించారు. భిన్న రూపాల్లో పోరాటం చేసి అంతిమంగా గెలుపు సాధించారు.

**అమరావతికి మళ్లీ ఊపిరి :** 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగులొచ్చాయి. రూ.వేల కోట్లతో పనులు ప్రారంభించారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఆ దిశగా ప్రస్తుతం అడుగులు పడుతున్నాయి.

అసలు రాష్ట్ర విభజన చట్టంలో ఏముందంటే?

పార్ట్–2 కింద 5(1) : నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.

పార్ట్–2 కింద 5(2) : సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.

రాజధానిగా అమరావతిని ఎలా నోటిఫై చేస్తారంటే?

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవరణ చేస్తారు.

పార్ట్ 2–5(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేచోట అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధాని ఏర్పాటైందని పేర్కొంటారు.

**చకచకా అమరావతి పనులు :** ఇప్పటికే రాజధాని అమరావతి పనులు అత్యంత వేగంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. దేశ విదేశాల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఇక్కడ తమ సంస్థల నిర్వహణకు ఎంఓయూలు చేసుకున్న సంగతి తెలిసిందే. డేటా సెంటర్ సహా ఎన్నో కంపెనీలు నెలకొననున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు రాజధాని అమరావతి నగర విస్తరణలో భాగంగా రెండోవిడత భూసమీకరణకు యంత్రాంగం పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తోంది. తుళ్లూరు మండలంలో 3 గ్రామాలు, పల్నాడు జిల్లా అమరావతి మండలంలో 4 గ్రామాల పరిధిలో రైతుల నుంచి భూమి సమీకరించనున్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించి మెజారిటీ రైతుల అభిప్రాయాలు సేకరించగా అత్యధికులు సానుకూలంగా స్పందించారు. తొలివిడత భూసమీకరణలో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు రెండో విడతలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**సీఆర్డీఏ–2014 తీర్మానం సవరణ :** అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర కేబినెట్ తీర్మానానికి రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందు జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజాగా సీఆర్డీఏ–2014 తీర్మానాన్ని సవరించాలని ఏపీకి సూచించింది. పీఎంవో సూచన మేరకు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది. అందులో భాగంగా ఈ నెల 28న శాసనసభలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.

# పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**మొదటిపేజీ తరువాయి** – వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10–15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హేవ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతల వాస్తవాలు వివరించనున్న కేంద్రం

**మొదటిపేజీ తరువాయి** – నిర్వహించనుంది. పార్లమెంట్ లో సాయంత్రం 5 గంటలకు ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ప్రభుత్వం తరపున విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో పాటు మరో ఐదారుగురు మంత్రులు పాల్గొననున్నారు. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పశ్చిమాసియాలోని తాజా పరిణామాలు, ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావాన్ని రాజకీయ పార్టీల నేతలకు సమగ్రంగా వివరించను న్నారు. పశ్చిమాసియాలో నెలకొన్నది ఒక అపూర్వమైన సంక్షోభమని, దీని ప్రభావం దీర్ఘకాలం ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో పేర్కొన్న నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. గత నాలుగు వారాలుగా కొనసాగుతున్న ఈ యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధి వంటి కీలకమైన సముద్ర వాణిజ్య మార్గాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్లలో అస్థిరతకు దారితీయడమే కాకుండా అంతర్జాతీయ సరఫరా గొలుసులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి కారణమవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం రాజకీయ పార్టీలతో సంప్రదింపులు ముమ్మరం చేసింది.



**పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని పట్టుబడుతున్న విపక్షాలు**

అయితే, ఈ అంశంపై కేవలం వివరణ ఇవ్వడమే కాకుండా పార్లమెంటులో పూర్తిస్థాయి చర్చ జరపాలని కాంగ్రెస్ సహా విపక్షాలు పట్టుబడుతున్నాయి. పరిస్థితి తీవ్రత దృష్ట్యా సభలో సమగ్ర చర్చ అవసరమని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. మరోవైపు ప్రభుత్వ విదేశాంగ విధానం వ్యక్తిగత ప్రయోజనాలతో రాజీపడిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అయితే, కేరళలో ముందుగా ఖరారైన కార్యక్రమం కారణంగా తాను ఈ సమావేశానికి హాజరుకాలేకపోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అఖిలపక్ష భేటీకి ఒకరోజు ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు, డీఆర్‌డీఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ కామత్‌లతో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష జరిగింది. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశ భద్రతకు సంబంధించిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ ప్రయోజనాల విషయంలో విస్తృత రాజకీయ ఏకాభిప్రాయం సాధించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా కనిపిస్తోంది.

# తెలంగాణలో ఇంధన కొరత లేదు



**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వదంతుల కారణంగా పెట్రోల్, డీజిల్ ఎక్కువగా కొనుగోలు చేయడంతో బంకుల్లో రద్దీ నెలకొందని అన్నారు. క్యాన్లు, కంటైనర్లలో ఇంధనాన్ని తీసుకువెళ్లడం చట్టవిరుద్ధమని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ అవసరాలకు గ్యాస్ కొరత లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో హాస్టళ్లు, ఆసుపత్రులకు గ్యాస్ కొరత లేకుండా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంలో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా పని చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఏ బంకును కూడా మూసివేయడానికి అనుమతించలేదని అన్నారు. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రంతో మాట్లాడుతున్నట్లు మంత్రి తెలిపారు. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు మంత్రి తెలిపారు.

# రష్యా నుంచి భారత్‌కు 60 మిలియన్ బ్యారెళ్ల చమురు



**మొదటిపేజీ తరువాయి** – భారత చమురు సంస్థలు రష్యా నుంచి సుమారు 60 మిలియన్ బ్యారెళ్ల చమురును కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో మన దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తోంది. ఇది వచ్చే నెలలో డెలివరీ కానున్నట్లు బ్లూమ్‌బర్గ్‌లో కథనం వచ్చింది. బ్రెంట్ క్రూడ్ ధర కంటే బ్యారెల్‌కు 5 నుంచి 15 డాలర్లు అధికంగా చెల్లించి భారత రిఫైనరీలు ఈ చమురును బుక్ చేసినట్లు ఈ కథనం పేర్కొంది. ఈ మొత్తం ఫిబ్రవరిలో చేసిన చమురు కొనుగోళ్ల కంటే రెట్టింపు అని వెల్లడించింది. రష్యా చమురుపై ఉన్న ఆంక్షలను ఇటీవల అమెరికా ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో తాజా కొనుగోళ్లు జరిగాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నంత కాలం రష్యా చమురుపై ఆంక్షల మినహాయింపును అమెరికా పొడిగించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రష్యా నుంచి ఈ చమురు కొనుగోలుకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను కూడా అమెరికా ఎత్తివేయడంతో, ఆ దేశ చమురును కూడా భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.


# సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి లోకేశ్ సాదర స్వాగతం

**మొదటిపేజీ తరువాయి** – ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు టీడీపీకి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇరాన్‌పై 15,000 బాంబులు 3 వేల లక్ష్యాలపై దాడులు

**మొదటిపేజీ తరువాయి** – యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇరాన్‌పై 15,000 బాంబులు వేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ మేరకు మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ, గత ఏడాది జూన్ నెలతో పోలిస్తే నాలుగు రెట్లు ఎక్కువ బాంబులు వేశామని తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్‌పై అమెరికాతో కలిసి ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభించిన విషయం తెలిసిందే. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి తమ సైన్యం 15 వేల బాంబులను ఇరాన్‌పై ప్రయోగించిందని కాట్జ్ వెల్లడించారు. గత ఏడాది జూన్‌లో 12 రోజుల పాటు జరిగిన సంఘర్షణ సమయంలో కంటే నాలుగురెట్లు బాంబులు ఉపయోగించినట్లు తెలిపారు. ఇరాన్‌లోని 3,000 లక్ష్యాలపై దాడులు చేసినట్లు తెలిపారు. అయితే ఇరాన్‌పై దాడిని ఐదు రోజుల పాటు నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండు రోజుల క్రితం సంచలన ప్రకటన చేశారు. ఈ ప్రకటనతో తమకు సంబంధం లేదని ఇజ్రాయెల్ చెబుతోంది.


# హైదరాబాద్‌లో వడగళ్ల వాన



**మొదటిపేజీ తరువాయి** – హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురుస్తోంది. వనస్థలిపురం, హయత్ నగర్, గాయత్రీనగర్, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారిపోవడంతో ప్రజలు ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. ఘట్‌కేసర్, అన్నోజిగూడ, నారపల్లిలో భారీ వర్షం కురుస్తోంది. రంగారెడ్డి జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. నారాయణపేట, వికారాబాద్, హైదరాబాద్, మేడ్చల్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో పలుచోట్ల ఈరోజు మధ్యాహ్నం వర్షం కురిసింది. ఆ తర్వాత కాస్త తెరిపిచ్చినప్పటికీ, సాయంత్రం మళ్లీ భారీ వర్షం ప్రారంభమైంది.

# రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి

**మొదటిపేజీ తరువాయి** – కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.



# జిల్లా కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్ ప్రారంభం




**కుషాయిగూడ,మార్చి25.అక్షర టైమ్స్: :** కుషాయిగూడలోని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కోర్టులో గవర్నమెంట్ ప్లీడర్ ఛాంబర్‌ను బుధవారం ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వి. బాల భాస్కర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గవర్నమెంట్ ప్లీడర్ కె. రాంచందర్ రెడ్డిని అభినందించారు. న్యాయవ్యవస్థలో సేవలందిస్తున్న గవర్నమెంట్ ప్లీడర్లకు సౌకర్యాలు మెరుగుపడేందుకు ఈ ఛాంబర్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అదనపు జిల్లా జడ్జి అమరావతి, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి. కిరణ్ కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి రవీందర్, ఫస్ట్ జూనియర్ సివిల్ జడ్జి రాజు, సెకండ్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, మూడవ జూనియర్ సివిల్ జడ్జి సరళరేఖ, సీనియర్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బాపిరెడ్డి, జూనియర్ ఏజీపీ సునితా రాజ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, యాక్టింగ్ ప్రెసిడెంట్ సంజయ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి,
కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ లో సుర్వి హాస్పిటల్ ప్రారంభం..




**ఘట్కేసర్,మార్చి25.అక్షర టైమ్స్:-** మేడ్చల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ చౌదరి గూడాలో నూతనంగా ఏర్పాటు చేసిన సుర్వి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం చాలా ముఖ్యమని, ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు. ఇలాంటి ఆసుపత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు, హాస్పిటల్ వైద్యులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథిని శాలువాతో సన్మానించారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సుంకర వెంకట రమణ జన్మదిన వేడుకలు

- ముఖ్యఅతిథిగా తోట నరసింహం



**గోకవరం,మార్చి25.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన కాకినాడ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు కాపు సంఘాల అధ్యక్షులు, ఎస్ వి ఆర్ వ్యాపార సంస్థల అధినేత, సీనియర్ రాజకీయ నేత సుంకర వీర వెంకటరమణ 81వ జన్మదిన వేడుకలు వారి తనయులు గోకవరం మండలం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, పార్లమెంట్ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీలు పాల్గొని కేకు కట్ చేసి నాయకులు కార్యకర్తలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకట రమణ గారు వారి కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని ఉన్నత పదవులు పొందాలని మనసారా దీవిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ఫోరం ఫర్ ఆర్.టి.ఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రొంగల అర్జున్



**శంఖవరం/తుని,మార్చ్25.అక్షర టైమ్స్:-**గత 15 సంవత్సరాలుగా తుని కేంద్రంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ప్రజలకు చేరువగా పనిచేస్తున్న ఆర్. అర్జున్‌ను ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుర్తించి, కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. ఈ మేరకు సంస్థ కమిటీ సభ్యులు అర్జున్‌తో పలు మార్లు చర్చించి, ఆయన సేవలను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు తునిలో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా నియామక ఉత్తర్వులను అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షుడు చేతుల మీదగా అర్జున్‌కు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జాతీయ చైర్మన్ కొమ్మోజు రమేష్ మాట్లాడుతూ, అర్జున్ నిస్వార్థంగా, ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) మరియు మానవ హక్కులపై అవగాహన సదస్సులను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. ఇక, ఈ బాధ్యతను స్వీకరించిన ఆర్. అర్జున్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, నిస్వార్థ సేవాభావంతో సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.ఐ

## టిడిపి నాయకులు దాసరి సతీష్ బాబు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం,మార్చి25.అక్షర టైమ్స్:-** గోకవరం టిడిపి నాయకులు దాసరి సతీష్ బాబు నూతన గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరైనారు. సతీష్ బాబు దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము, సొసైటీ చైర్మన్ గాజింగం సత్తిబాబు, మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మంగరౌతు రామకృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్ ,మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, మండల యువత అధ్యక్షులు పల్లెల బాబి,దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి,బద్దిరెడ్డి రవి, మండిగ గంగాధర్, గళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులకు అండగా నిలిచిన పరమేశ్వర్‌రెడ్డి

- ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకునేలా అవకాశం
- ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపిన నాయకుడు





**ఉప్పల్,మార్చ్25.అక్షర టైమ్స్:-** ఉప్పల్ ప్రాంతంలో వీధి వ్యాపారులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి అండగా నిలిచారు. వీధి వ్యాపారులు రోడ్డున పడకుండా ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసి యథావిధిగా వ్యాపారం చేసుకునేలా అవకాశం కల్పించారు. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డులో ఉన్న వరంగల్ బస్టాప్‌ను ఉప్పల్ నల్లచెరువు ప్రాంతానికి తరలించనున్నారు. దీంతో నల్ల చెరువు ప్రాంతంలో ఉన్న వీధి వ్యాపారులను అక్కడి నుంచి వేరే ప్రాంతానికి వెళ్లాలని ఇటీవల ట్రాఫిక్ పోలీసులు ఆదేశించారు. వీధి వ్యాపారులు ఇదే విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి దృష్టికి తెచ్చారు. ఏళ్ల తరబడి ఇక్కడనే చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నట్టుగా వాపోయారు. దీంతో పరమేశ్వర్‌రెడ్డి బుధవారం ఉప్పల్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్ ,ఇన్‌స్పెక్టర్‌లు రామలింగ రెడ్డి ,నాగరాజు తో మాట్లాడారు. వారితో కలిసి నల్లచెరువు వద్ద వీధి వ్యాపారాలు చేసే స్థలాన్ని అధికారులతో కలిసి పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ట్రాఫిక్ అధికారుల సూచన మేరకు అదే ప్రాంతంలో ట్రాఫిక్ కు ఆటంకం లేకుండా వ్యాపారాలు చేసుకునేలా స్థలాన్ని చూపించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విధి వ్యాపారులు పాల్గొన్నారు.

## దాసరి సతీష్ బాబు గృహప్రవేశానికి హాజరైన తోట



**గోకవరం,మార్చి25.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన గోకవరం గ్రామానికి చెందిన సతీష్ కాంప్లెక్స్ అధినేత దాసరి సతీష్ బాబు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం, ఉభయగోదావరి జిల్లాల విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట రాంజీలు పాల్గొన్నారు. అదేవిధంగా గోకవరం గ్రామానికి చెందిన పొట్టి బాబ్జి మనవరాలు వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను దీవించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత!

- శాంతియుతంగా ఉత్సవాల నిర్వహణకు స్పష్టమైన మార్గదర్శకాలు



**కుషాయిగూడ,మార్చి25.అక్షర టైమ్స్:-**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని రాబోయే శ్రీరామ నవమి ఉత్సవాల నేపథ్యంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ఆలయ కమిటీలు, ఉత్సవ నిర్వాహకులతో ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, రాకపోకల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, శబ్ద కాలుష్య నియంత్రణ, అలాగే భక్తుల సౌకర్యాలపై పలు కీలక సూచనలు చేశారు. ఉత్సవాలు భక్తి భావంతో, ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించాలనే విషయాన్ని నిర్వాహకులకు స్పష్టంగా తెలియజేశారు. ప్రజల సహకారం అత్యంత అవసరమని, పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిబ్బంది సుధాకర్ రెడ్డి, వెంకన్న, సాయిలు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన కామర్స్ విభాగంలో డిజిటల్ పరివర్తన 2047 పై రెండు రోజుల జాతీయ సదస్సు

- డిజిటలైజేషన్లో యువత పాత్ర కీలకం - ఆచార్య ఉమేశ్
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ప్రగతికి అవసరం ఆచార్య రవికుమార్ జాస్తీ




**కరీంనగర్,మార్చి25.అక్షర టైమ్స్:-** శాతవాహన విశ్వవిద్యాలయంలో రెండు రోజుల సదస్సు ట్రాన్స్ఫర్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఇన్ ది జర్నీ ఆఫ్ 2047 అని అంశం మీద విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ పరివర్తన వల్ల దేశము డిజిటల్ ఇండియా గా మారుతుందని దీనివలన వాణిజ్య వ్యాపార రంగాలలో గొప్ప మార్పు ప్రారంభమవుతుందని ఆర్థిక రంగంలో డిజిటల్ చెల్లింపుల వలన బ్యాంకింగ్ సేవలలో ఆధునిక మార్పులు వచ్చాయని, విద్యారంగంలో ఆన్లైన్ విద్యలో మార్పులు వచ్చాయని 2047 వరకు ఈ మార్పులు ఎన్నో రకాలుగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఈ డిజిటల్ పరివర్తన వలన గత పది ఏళ్లలో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ఇండియా అనే నినాదంతో సాంకేతిక విషయాలన్నింటినీ కూడా సామాన్యుడికి అనుసంధానం చేస్తూ వికసితభారత్ నిర్మాణానికి పునాదులు వేస్తున్నామని, మానవ జీవితంలో డిజిటల్ సాంకేతికత ఒక అవయవంగా మారిపోయిందని, దానితో భారత ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకురావచ్చని ఈ రెండు రోజుల సదస్సు తన లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

కీలక ఉపన్యాసకులుగా విచ్చేసిన ఆచార్య జాస్తి రవికుమార్ ఆల్ ఇండియా కామర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ ఈ డిజిటలైజేషన్ వలన వాణిజ్య, ఉత్పత్తి రంగాలలో ఆధునాతనమైన సేవలు ఉత్పత్తులను అందించడం జరుగుతుందని 2020 నుండి 2030 వరకు అభివృద్ధికరమైన వసతులు వస్తున్నాయని 2040 వరకు అత్యంత వేగాన్ని అందుకొని 2047వరకు డిజిటల్ చెల్లింపులలో డేటా ఆధారిత నిర్వహణలో నైపుణ్యాలలో మార్పులు వస్తాయని దానిలో భాగంగా ప్రతి పౌరుడు డిజిటల్ అక్షరాస్యతను ఉపయోగిస్తారని తద్వారా డిజిటల్ సాంకేతికతను ఉపయోగించడం మాత్రమే కాకుండా దాన్ని సృష్టించే స్థాయికి చేరుకోవడమే మన లక్ష్యంగా ఉండాలని తెలియజేశారు. సదస్సు డైరెక్టర్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డా. హరికాంత్, మాట్లాడుతూ ఈ రెండు రోజుల సెమినార్ లో మొత్తం 130 వివిధ రాష్ట్రాల నుండి తమ పరిశోధన పత్రాలను సమర్పించడం జరిగిందని ఈ పరిశోధన పత్రాలని ఐఎస్ఎస్ఎన్ జర్నల్ మూడు భాగాలుగా విడుదల చేయడం జరిగిందని అన్నారు ఇలాంటి సెమినార్ల వలన వివిధ ప్రాంతాల్లో వివిధ అంశాల మీద పరిశోధన జరిగి ఆ విషయాలను సమాజానికి తెలియజేయడం ద్వారా పరిశ్రమలకు విశ్వవిద్యాలయాలకు మధ్యన ఒక బంధం ఏర్పడుతుందని ఈ సదస్సు వల్ల దేశం సాంకేతిక విప్లవం వైపు నడుస్తుందని తద్వారా అద్వితీయమైన మార్పులతో అభివృద్ధివైపు పరిగెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సెమినార్ కో కన్వీనర్స్ డాక్టర్ కె తిరుపతి, డాక్టర్ బి నరేష్, డాక్టర్ బి. పరుశురాములు వివిధ కళాశాలల ఆచార్యులు, పత్ర సమర్పకులు,మేనేజ్మెంట్ అధ్యాపకులు డా. ఈ.మనోహర్ ,డా. ఎన్ వి శ్రీరంగ ప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్ పరీక్షల నియంత్రణ అధికారి సురేష్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎం మనోజ్ కుమార్ , సావిత్రి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో డాల్ఫిన్ హాస్పిటల్ ప్రారంభోత్సవం






**కరీంనగర్,మార్చి25.అక్షర టైమ్స్:** –మహిళలు మరియు చిన్నారులకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను చేరువ చేస్తూ, కరీంనగర్‌లో డాల్ఫిన్ హాస్పిటల్స్ ఉమెన్ & చిల్డ్రన్ విభాగం అట్టహాసంగా ప్రారంభం అయింది.వైద్య రంగంలో నమ్మకమైన పేరుగా ఎదిగిన డాల్ఫిన్ హాస్పిటల్స్, ఇప్పుడు సరికొత్త టెర్షరీ కేర్ సెంటర్‌తో మీ ముందుకు వస్తోంది. క్లిష్టమైన ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక చికిత్స. గర్భిణీ స్త్రీలకు మరియు మహిళల ఇతర సమస్యలకు ఇతర సమస్యలకు ప్రత్యేక శ్రద్ధ. నవజాత శిశువుల నుండి చిన్నారుల వరకు నిపుణులైన అధునాతన మౌలిక అత్యాధునిక ల్యాబ్ మరియు మెడికల్ ఎక్విప్మెంట్. కరీంనగర్ ప్రజలకు మెరుగైన మరియు సురక్షితమైన వైద్య సేవలను అందించడమే మా లక్ష్యం గా మీ ముందుకు వస్తునాం అని తెలిపారు.ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా ప్రముఖ తెలుగు సినిమా నటి మెహ్రీన్ పిర్జాదా విచ్చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు.

## పాదలకూరులో మహిళా దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలి..

**- పాదలకూరు సిఐ గుత్తి వెంకట్రావు**




**పొదలకూరు ,మార్చి25.అక్షర టైమ్స్:-** పొదలకూరు సర్కిల్ పరిధిలో ఒంటరిగా దుకాణాలు నిర్వహించే మహిళలు అనుమానాస్పద, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గుత్తి వెంకట్రావు సూచించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇటీవల బంగారం ధర పెరిగిన నేపథ్యంలో జరుగుతున్న చోరీలు, మోసాల నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరన్నారు.మహిళలు ముఖ్యంగా బంగారు ఆభరణాలు ధరించి, వ్యాపారం నిర్వహించే సమయంలో అనుమానాస్పద వ్యక్తులను గమనించాలన్నారు..దుకాణాల్లో గల్లా పెట్టెలకు ఎల్లప్పుడూ తాళాలు వేసి ఉంచాలని, రాత్రి వేళల్లో నగదు నిల్వ చేయకూడదని హెచ్చరించారు.అలాగే చిన్నపిల్లల భద్రతపై కూడా దృష్టి సారించాలన్నారు.సెలవుల సమయంలో పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని, చెరువులు, బావుల వద్ద ఈతలకు పంపకూడదని సూచించారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని, ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే సెల్ నెం..9440700006 కు,పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సుభాష్ నగర్‌లో రోడ్ల దుస్థితిపై నాయకుల దృష్టి

**- ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి నెమలి అనిల్ కుమార్ పర్యటన**



**మల్లాపూర్,మార్చి25.అక్షర టైమ్స్:-** ఉప్పల్ ఇన్‌చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న నాయకుడు నెమలి అనిల్ కుమార్ శక్తిసాయి నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా నాచారం సర్కిల్ కార్యనిర్వాహక ఇంజనీర్ రమేష్ కుమార్‌తో కలిసి ప్రాంతంలోని రోడ్ల దుస్థితిని పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రోడ్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న నెమలి అనిల్ కుమార్, సుభాష్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, త్వరితగతిన చర్యలు తీసుకునేలా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, కోయలకొండ రాజేష్, అన్వర్ తదితరులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## దివంగత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు సన్నాహక సమావేశం

**- ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**



**బోనకల్,మార్చ్25.అక్షర టైమ్స్:-** ఈనెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29వ తేదీన నియోజకవర్గం అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ బొజ్జడ్ల అప్పారావు,బోనకల్ మాజీ వైస్ ఎంపిపి, భాగం రమేష్, రైతు జిల్లా నాయకులు నందమూరి సత్యనారాయణ, తెలుగు యువత నాయకులు మైనేని రవికుమార్, మండల కార్యదర్శి కొంగర జగన్, బోనకల్ మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు,రావినూతల 12వ వార్డు మెంబర్ కట్టా శైలజ,నారాయణపురం వైస్ సర్పంచ్ కరివేద కనక రావు,మండల నాయకులు తుళ్లూరి కొండలరావు,బంధం రంగయ్య ,ఏసుపోగు నాగేశ్వరావు,కంచెటి వెంకటేశ్వర్లు, గంగూరి రాఘవ రావు,రావూరి మంగయ్యే, పాటిబండ్ల సుబ్బారావు గొల్లపల్లి నాగమల్లేశ్వరరావు, దుగ్గి భద్రయ్య,,రాచబంటి నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో 9 తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కరీంనగర్ ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ అవగాహన కార్యక్రమం






**కరీంనగర్,మార్చి25.అక్షర టైమ్స్:-** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి మరియు 9 తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ కరీంనగర్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఏ.కే. జయంత స్థానిక కొత్తపల్లి అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల వేదికగా నిర్వహించిన యువ ఆపద మిత్ర పథకం శిక్షణ శిబిరంలో పాల్గొని కెడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తు నిర్వహణ చాలా కీలకమైన అంశమని, ప్రతి ఒక్కరికీ దీనిపై సమగ్ర అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విపత్తులు అనేక రకాలుగా సంభవిస్తాయని, వాటి నియంత్రణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు. కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ ఏ.కే. జయంత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విపత్తు నిర్వహణ పద్ధతులను తెలుసుకొని, విపత్తు సమయంలో మానవాళికి చేయూతనివ్వాలని తెలిపారు. అవసరమైన వనరులను సమకూర్చి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. విపత్తు నిర్వహణపై అవగాహన కలిగిన వారు ఇతరులకు కూడా తెలియజేసి, సమాజంలో చైతన్యం తీసుకురావాలని, తద్వారా ప్రజలు విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని తమ కార్యకలాపాలను సక్రమంగా నిర్వహిస్తూ జాతీయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రయోగాత్మకంగా ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెడెట్లు నిర్వహించిన విపత్తు నిర్వహణ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి రాజ్‌కుమార్ ఏఎస్ఐ మహేందర్ డీవీఆర్ ఆపరేటర్ లక్ష్మారెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు. అగ్నిమాపక సిబ్బంది విపత్తు సమయంలో చేపట్టాల్సిన చర్యలను విన్యాసాల ద్వారా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. చివరగా, విపత్తు సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రతిజ్ఞ చేయించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు







**కరీంనగర్,మార్చి25.అక్షర టైమ్స్:** –శ్రీరాముడు ధర్మానికి ప్రతీక అని మరియు ప్రేమ ఆప్యాయతకు గొప్ప నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు శ్రీరామనవమి వేడుకలకు ఆత్మీయ అతిథిగా హాజరై వారు మాట్లాడారు ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీరాముని చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని శోభయమానంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడిని కొలిచిన వారికి కష్టాలు తొలగిపోతాయని మరియు విజయాలు కలుగుతాయని వారు తెలిపారు. శ్రీరాముని గురించి తెలిపేటువంటి రామాయణ గ్రంధాన్ని పటించినట్లయితే ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని భారత దేశంలో గొప్ప పండుగగా నిర్వహించుకుంటారని ప్రధానంగా మన దేశ రాజధాని లోని ఢిల్లీలో గల రాం లీల మైదానంలో చాలా గొప్పగా ఈ వేడుకను వేడుకగా నిర్వహించడం భారత దేశ ప్రజలకు గొప్ప అనుభూతినిస్తుందని వారు చెప్పారు. భారతదేశ సంస్కృతి ఉట్టిపడేలా ఈ వేడుకలను చాలా ఉత్సాహంతో భక్తిశ్రద్ధలతో యావత్ భారతదేశం లోనే కాకుండా వివిధ దేశాలలో సైతం శ్రీరామనవమిని చాలా పవిత్రమైన పండుగగా జరుపుకుంటానని వారు చెప్పారు. శ్రీరామ నవమిని పరిష్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా శ్రీరామ చరిత్ర ను లవకుశల వేషధారణలో విద్యార్థులు చాలా చక్కగా వర్ణించారు. రామాయణంలోని ప్రధాన ఘట్టాలు తెలిపే సమయాన విద్యార్థులందరూ జైశ్రీరామ్. జైశ్రీరామ్ నినాదాలు చేసి పండుగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరి విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టుకు నిధుల కొరత లేదు వచ్చే ఏడాది జూన్ కి పూర్తి: కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావు

**రాజమహేంద్రవరంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్ర జలశక్తి కార్యదర్శి**

**- పోలవరం పనులు పరిశీలించి, అధికారులతో సమీక్ష**

**- పీపీఏకి కొత్త కార్యాలయం ప్రారంభించి సీఈవోను నియమించామని వెల్లడి**




**అక్షరటైమ్స్ :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావు తెలిపారు. రాజమహేంద్రవరంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పోలవరం పనులు పరిశీలించిన కాంతారావు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా నెలవారి ప్రణాళిక ఇచ్చినట్లు కాంతారావు వెల్లడించారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని అందుకు పనులు మరింత వేగంగా చేయాల్సి ఉందని చెప్పారు.

నిర్మాణ పనులకు నిధుల కొరత లేదని కాంతారావు పేర్కొన్నారు. 70, 80 సివిల్ వర్క్‌లు నెలవారీ ప్రణాళికలో ఎలా చేయాలన్న అంశంపై సూచనలు చేసినట్లు ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలు కలిసి ఎలా పని చేయాలన్న దానిపై ప్రణాళిక ఇచ్చామని ఎప్పటికప్పుడు పనుల పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు. దాదాపు అన్ని డిజైన్లకు క్లియరెన్స్ ఇచ్చామని ఒకటి రెండు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. పనులు వేగంగా, నాణ్యతతో జరిగేలా సూచనలు ఇచ్చినట్లు కాంతారావు తెలిపారు.

పోలవరం ప్రాజెక్టుకు నిధుల కొరత లేదు - వచ్చే ఏడాది జూన్‌కి పూర్తి: కాంతారావు

"పీపీఏకి కొత్త కార్యాలయం ప్రారంభించాం, సీఈవోను నియమించాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి. పోలవరం ప్రాజెక్టుకు నిధుల కొరత లేదు, పనులు వేగంగా జరగాలి. ప్రభుత్వ, ప్రైవేట్ ఏజెన్సీలు కలిసి ఎలా పని చేయాలని ప్రణాళిక ఇచ్చాం. పోలవరం ప్రాజెక్టు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం. ప్రాజెక్టు పనులు నాణ్యతతో జరిగేలా సూచనలు అందించాం." - వివిఎల్ కాంతారావు, కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి

అంతకుముందు పోలవరం ప్రాజెక్టును కాంతారావు నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం నేడు పరిశీలించింది. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ నూతన సీఈఓగా నియమితులైన సంజీవ్ వోహ్రా, ప్రస్తుత సీఈవో యోగేష్ పైథాంకర్ లతో కలిసి ఉన్నతాధికారుల బృందం ప్రాజెక్ట్ పనులను పరిశీలించి, సమీక్షించారు. తొలుత వ్యూ పాయింట్ వద్ద నుంచి ప్రాజెక్ట్ పనులను పరిశీలించి, అనంతరం మోడల్ హౌస్‌కి చేరుకొని ప్రాజెక్ట్ నమూనాను చూశారు. అనంతరం స్పిల్ వే, ఎగువ కాపర్ డ్యామ్, బట్రెస్ డ్యామ్, డి హిల్, గ్యాప్ వన్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ వన్, డయాఫ్రమ్ వాల్ పరిశీలించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు సమావేశ మందిరంలో రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులతో అనుకున్న సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

డిజైన్లకు వెంటనే అనుమతి ఇవ్వండి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావును కోరారు. పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వివిఎల్ కాంతారావును మంత్రి నిమ్మల రామానాయుడు రాజమహేంద్రవరంలో కలిసి ప్రాజెక్టు గురించి వివరించారు. కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా చేస్తున్నట్లు ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల కోసం సహాయ, పునరావాస పనులు వేగవంతం చేశామని తెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. సముద్రంలో ఏటా 3000 టీఎంసీల గోదావరి వరద జలాలు వృథాగా కలిసి పోతున్నాయని గుర్తు చేశారు. వాటిని వినియోగించుకునేలా పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుకు తక్షణమే సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తుపానులు, సముద్రపు కోత, నదుల కోతకు గురవుతున్న ప్రాంతాలకు రక్షణకు సాయం చేయాలన్నారు. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి నదుల ఏటి గట్ల పటిష్టతకు సహకరించాలని కోరారు.


అలాగే డెల్టా డ్రైన్స్‌తో పాటు, కాల్వలు సముద్రంలో కలిసే ముఖ ద్వారాల వద్ద పూడిక తీయడం, వెడల్పు చేయడానికి నిధులు సాయం అందించాలని మంత్రి నిమ్మల కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావును కోరారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఆర్ అండ్ ఆర్, భూ సేకరణకు కర్ణాటక ముందుకు వెళ్లకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## ఈ పండు చిన్నగా ఉన్నా చేసే మేలు మాత్రం చాలా పెద్దది వైరస్‌లు కూడా దగ్గరికి రావు



ఈ పండ్లలో విటమిన్ సి స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ వల్ల తెల్లరక్త కణాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి బాగా పని చేస్తుంది. దీని వల్ల వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. లీచీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణాలను రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ దాడికి గురైన కణాలు బలహీనపడకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. లీచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు హాయిగా ఉంటుంది. కడుపు నుంచి వెలువడే జ్యూసులు సమతుల్యంగా పని చేస్తాయి. ఫలితంగా జీవక్రియ సరిగా సాగుతుంది. లీచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గే వారు తినేందుకు మంచి ఆప్షన్. ఆకలి అదుపులో ఉంటుంది. శక్తి తగ్గకుండా ఉండేలా చేస్తుంది. లీచీ తినడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందులో కాపర్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఖనిజాలు రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా చక్కగా జరిగేలా చేస్తాయి. శరీర భాగాలన్నిటికీ రక్తం సరిగ్గా చేరుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యకు లీచీ మంచి పరిష్కారం. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరం తేమగా ఉంటుంది. అలసట అనిపించదు. శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. లీచీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చర్మంపై పేరుకున్న మురికిని తొలగిస్తుంది, కాంతిని పెంచుతుంది. అంతేకాకుండా మొటిమలు, ఇతర చర్మ సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. లీచీ పండ్లు తినడం వల్ల మన శరీరానికి చాలా మంచి జరుగుతుంది. ఇందులో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటాయి కాబట్టి వీటిని రోజూ తినడం చాలా మంచిది. తక్కువ క్యాలరీలు ఉండి ఎక్కువ ఆరోగ్యాన్నిచ్చే లీచీ పండ్లను అందరూ తరచుగా తినడానికి ప్రయత్నించాలి.

## ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా



సపోటా పండు ఆరోగ్యానికి అనేక లాభాలను ఇస్తుంది. ప్రతిరోజూ ఈ పండును ఆహారంలో చేర్చితే శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందుతాయి. జీర్ణక్రియ బాగా జరుగుతుంది. చర్మం, కళ్ళు, ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది. అన్ని వయసులవారు ఈ పండును నిత్యం తీసుకోవచ్చు. సపోటా తీయగా రుచిగా ఉండే పండు. ఇది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. రోజు సపోటా తింటే రోగాలు దరిచేరవు. శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పండు తినవచ్చు. సపోటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి రక్షణగా పని చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. సపోటాలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం బాగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం ఉండే వారికి ఇది చాలా మంచిది. అజీర్ణం సమస్యలు తగ్గుతాయి. ఆహారం సరిగ్గా అరిగేలా సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో అవసరం. ఇవి సపోటాలో పుష్కలంగా ఉంటాయి. చర్మం తేలికగా కళ తప్పకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి. చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయపడతాయి. సపోటాలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. బీపీ ఎక్కువగా ఉండే వారు తినడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండటానికి కూడా ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే సపోటా తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అలసట అనిపించకుండా ఉంటుంది. సపోటాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అధిక బరువు ఉన్నవారికి ఇది అనుకూలంగా పనిచేస్తుంది. తక్కువగా తిన్నా తృప్తిగా అనిపిస్తుంది. ఈ పండులో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు బలం వస్తుంది. దంతాలు గట్టిగా మారతాయి. శరీర నిర్మాణం బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. వయస్సు పెరిగిన వారికీ ఇది మంచిది. సపోటాలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ బాగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. చూపు బలంగా ఉండేందుకు ఇవి సహాయపడతాయి. కంటి పొడి సమస్యలు తగ్గుతాయి. ఎక్కువగా స్క్రీన్ చూస్తున్న వారికి ఈ పండు మేలు చేస్తుంది.

## వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే



వేసవి వేడిని తట్టుకోవడానికి సహజమైన చల్లదనాన్ని అందించే ఆహారాలు తీసుకోవడం అవసరం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం చాలా ఉపయోగకరమైనది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా జీర్ణం, నిద్ర, ఒత్తిడి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఇది ఉపయోగపడుతుంది.

**వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే**

వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే పండ్లు, కూరగాయలూ తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం ముఖ్యమైనది. ఈ రసం తాగడం వల్ల శరీరానికి మంచిగా చలువ కలుగుతుంది. వేడి కారణంగా కలిగే అనేక సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. కీరదోసకాయ రసం తీసుకుంటే మన మెదడు చురుకుగా పని చేస్తుంది. మనసు ఏకాగ్రతగా మారుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. చదువు నేర్చుకునే విద్యార్థులు దీనిని తాగితే మంచి ఫలితం పొందగలరు. మొబైల్, టీవీ, పని ఒత్తిడి వల్ల ఆలోచనలు తారుమారవుతున్న ఈ రోజుల్లో ఇది సహాయపడుతుంది. ఈ రసం మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎప్పుడూ టెన్షన్‌తో ఉండే వ్యక్తులు కీరదోసకాయ రసం తాగితే మానసిక ప్రశాంతత పొందగలరు. ఇది శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. నిద్ర కూడా బాగా వస్తుంది. రోజూ ఉదయాన్నే తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కీరదోసకాయ రసంలో ఉండే పీచు, నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. భోజనం తిన్న తర్వాత అజీర్ణం, కడుపు నొప్పి, కాన్స్టిపేషన్ వంటి సమస్యలుంటే దీనిని తాగడం వల్ల ఉపశమనం కలుగుతుంది. చిన్నపిల్లలకూ పెద్దలకూ కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ రసం ఎముకల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచుతాయి. వయస్సు పెరిగేకొద్దీ ఎముకలు బలహీనమవుతుంటే కీరదోసకాయ రసం సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా మహిళలకు ఉపయోగపడుతుంది. ఈ రసం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది. రక్త ప్రవాహాన్ని సరిచేస్తుంది. గుండెకు మేలు కలిగించే పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇది గుండె సంబంధిత రుగ్మతల నివారణకు తోడ్పడుతుంది. కీరదోసకాయ రసం కండరాలకు బలం ఇస్తుంది. వ్యాయామం చేసే వారు దీన్ని తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు ఈ రసం తాగితే అలసట తగ్గుతుంది.

## వంట చేయడానికి ఎక్కువ టైమ్ పడుతోందా ఈ కిచెన్ హ్యాక్స్ తెలిస్తే నిమిషాల్లో రెడీ



ఉద్యోగం చేసే ఆడవారికే కాదు ఇంటి పట్టున ఉండే లేడీస్ కూడా ఈ పేరు వింటే కంగారు పడతారు. అదే ఈ రోజు ఏం వంట చేయాలి? అని.. వంట చేయడం అంత సులభం కాదు. అందులోనూ ఇంట్లో కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారు ఉంటే ఇక ఆ హడావిడి మామూలుగా ఉండదు. మండే వచ్చిందంటే మొదలయ్యే ఈ హంగామా మళ్లీ వారాంతం వరకు ఆడవారిని పరుగులు పెట్టిస్తుంటుంది. అందుకే ఈ టిప్స్ పాటిస్తే మీ వంట సమయం చాలా తేలికగా మారుతుంది... గంటల తరబడి కిచెన్ లో చెమటలు కక్కుతూ వంట చేయడం భారంగా మారుతోందా? అయితే, వంటగదిలో రోజువారీ పనులను సులభతరం చేసేందుకు కొన్ని సృజనాత్మక కిచెన్ హ్యాక్స్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే. ఈ హ్యాక్‌లు సాధారణ పద్ధతులతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా వంట చేసే సమయాన్ని సంతోషంగా మార్చుతాయి.

### ఉల్లిపాయలను సులభంగా కట్ చేయడం

ఉల్లిపాయలను కత్తిరించేటప్పుడు కళ్లు మండే సమస్యను తప్పించుకోవడానికి ఒక సులభమైన ఉపాయం ఉంది. ఉల్లిపాయలను కట్ చేయడానికి ముందు వాటిని పది నిమిషాల పాటు ఫ్రీజర్‌లో ఉంచితే, కళ్లలో నీరు రాకుండా సులభంగా కత్తిరించవచ్చు. ఈ ట్రిక్ వంటగదిలో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఇబ్బందిని తగ్గిస్తుంది.

### టమోటాల తొక్క తీయడం

టమోటాలను సాస్‌లు లేదా కూరల కోసం ఉపయోగించేటప్పుడు తొక్క తీయడం కొంత శ్రమతో కూడుకున్న పని. దీన్ని సులభతరం చేయడానికి, టమోటాలను ముందుగా ముప్పై సెకన్ల పాటు వేడి నీటిలో ముంచి, ఆ తర్వాత చల్లని నీటిలో వేయాలి. ఈ పద్ధతితో తొక్క సులభంగా ఊడిపోతుంది, సమయం మరియు శ్రమ రెండూ ఆదా అవుతాయి.

### వెల్లుల్లి సులభంగా ఒలిచే ఉపాయం

వెల్లుల్లి తొక్క తీయడం చాలా మందికి కష్టమైన పనిగా అనిపిస్తుంది. ఈ సమస్యను అధిగమించడానికి, వెల్లుల్లి గుండ్లను పది నుండి పదిహేను సెకన్ల పాటు మైక్రోవేవ్‌లో ఉంచితే తొక్క సులభంగా వచ్చేస్తుంది. ఈ సులభమైన ట్రిక్ వంటలో వేగాన్ని పెంచుతుంది.

### మసాలాలను తాజాగా ఉంచడం

మసాలా పొడులు ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే వాటిని సరైన రీతిలో నిల్వ చేయడం ముఖ్యం. మసాలాలను గాలి చొరబడని డబ్బాలలో ఉంచి, ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే వాటి సుగంధం మరియు రుచి ఎక్కువ కాలం నిలిచి ఉంటాయి. ఈ హ్యాక్ మీ వంటలకు రుచిని జోడిస్తూ సమయాన్ని ఆదా చేస్తుంది.

### కూరగాయలను వేగంగా ఉడికించడం

కూరగాయలను త్వరగా ఉడికించడానికి, వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, వేడి నీటిలో కొద్దిగా ఉప్పు వేసి ఉడికించడం ఉత్తమం. ఈ పద్ధతి వంట సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు కూరగాయల రుచిని కాపాడుతుంది.

### అరటిపండ్లను తాజాగా ఉంచే ట్రిక్

అరటిపండ్లు త్వరగా పాడవకుండా ఉండాలంటే, వాటి కాడలను ప్లాస్టిక్ ర్యాప్‌తో చుట్టడం ఒక సులభమైన ఉపాయం. ఈ హ్యాక్ అరటిపండ్లను ఎక్కువ రోజులు తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది, తద్వారా ఆహార వృథాను తగ్గిస్తుంది.

### గుడ్డును సులభంగా ఒలిచే పద్ధతి

ఉడికించిన గుడ్డును ఒలిచేటప్పుడు పెంకు సులభంగా రావాలంటే, గుడ్డును ఉడికించిన వెంటనే చల్లని నీటిలో వేసి, నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా కలపాలి. ఈ పద్ధతి గుడ్డు పెంకును సులభంగా తొలగించడంలో సహాయపడుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది.

## పరిగడపున చెంచా నెయ్యి చేసే అద్భుతం ఈ వ్యాధులన్నింటికి చెక్



నెయ్యి, భారతీయ వంటకాల్లో ఒక అద్భుతమైన పదార్థం, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలువబడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవడం నుండి రోగనిరోధక శక్తి పెరగడం వరకు అనేక లాభాలు ఉన్నాయి. అయితే, ఈ అలవాటు అందరికీ సరిపడకపోవచ్చు. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎవరు దీనిని తీసుకోకూడదనే విషయాలను వివరిస్తుంది. ఈ సమాచారం ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం మీకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. నెయ్యిలోని బ్యూటైరిక్ ఆమ్లం గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది జీర్ణ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఒక చెంచా నెయ్యి తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది.

### రోగనిరోధక శక్తిని పెంచడం

నెయ్యిలో విటమిన్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ అలవాటు సీజనల్ జబ్బులను నివారించడంలో మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

### శరీర శక్తిని పెంపొందించడం

నెయ్యిలోని మీడియం-చైన్ ఫ్యాటీ ఆమ్లాలు త్వరగా శక్తిగా మారతాయి. ఉదయాన్నే నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది, ఇది రోజంతా చురుకుదనాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది మెదడు స్పష్టతను మెరుగుపరచడంతో పాటు, అలసటను తగ్గిస్తుంది.

### చర్మం, జుట్టు ఆరోగ్యం

నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని పోషిస్తాయి, డ్రైనెస్ మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. అదే విధంగా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.

### ఎవరు నెయ్యి తీసుకోకూడదు?

ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం అందరికీ సరిపడకపోవచ్చు. గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, లేదా లాక్టోస్ ఇంటాలరెన్స్ ఉన్నవారు నెయ్యిని అతిగా తీసుకోవడం మానుకోవాలి. అలాగే, అధిక బరువు లేదా మధుమేహం ఉన్నవారు నెయ్యిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఈ అలవాటును ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం

## ఏ విటమిన్ తక్కువైనా మీ జుట్టుకు తిప్పలు తప్పవు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తీసుకోవాల్సిందే





జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి. జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పాడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా

## ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తింటే ఏమవుతుందో తెలుసా తప్పక తెలుసుకోండి



ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె ఇటీవల కాలంలో ఓట్స్ వాడకం బాగా పెరిగింది. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్‌ని ఎక్కువగా తింటున్నారు. పైగా పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా ఓట్స్ మంచివని చెబుతున్నారు. ఓట్స్‌లో ప్రొటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, పొటాషియం, ఐరన్, విటమిన్ బీ6, మెగ్నీషియం, కాల్షియం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. అందుకే ఓట్స్‌ని ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌గా చాలా మంది ఫాలో అవుతున్నారు. అయితే, మంచివని ఓట్స్‌ని రోజూ తింటున్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి.. ఓట్స్ లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి 1, విటమిన్ బి 5 వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఓట్స్‌లోని కరిగే ఫైబర్లు రక్తంలో గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయ పడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. కరిగే, కరగని ఫైబర్లు ఓట్స్‌లో ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఓట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంటుంది. రోజు ఉదయాన్నే అల్పాహారంలో భాగంగా ఓట్స్ తీసుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్‌లో సపోనిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలైన ఎక్జిమా, సోరియాసిస్ వంటి వాటిని దూరం చేస్తాయి

అక్షర టైమ్స్

# పేమెంట్‌లో మార్పు కాస్త నో స్టాక్ బోర్డులు పెట్టే వరకు వెళ్లింది!

**పెట్రోల్, డీజిల్ దొరకదన్న భయంతో 3 రెట్ల వరకు పెరిగిన కొనుగోళ్లు**

**అవసరం మేరకు ఇంధన కొనుగోళ్లు చేసుకోవాలని పిలుపునిచ్చిన టీపీడీఎస్**

**తెలంగాణలో ఇంధన కొరత లేదని వెల్లడి**




పెట్రోల్, డీజిల్ సరఫరా చేసే ఆయిల్ సంస్థలు కొత్త నిబంధనలను అమలు చేస్తున్నాయి. దీంతో హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఇంధన లభ్యతపై ప్రజల్లో ఆందోళన నెలకొంది. పెట్రోల్ స్టాక్ అయిపోయి నగరంలోని అనేక చోట్ల పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. దీంతో జనం భారీ సంఖ్యలో బంకుల్లో బారులు తీరారు. గత రెండు రోజులుగా అనేక చోట్ల ఇదే పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రాష్ట్రంలో ఇంధన కొరత లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ ప్రకటించింది. ఇంధన కొరతపై తప్పుడు ప్రచారాలను నమ్మి అనవసరంగా ఆందోళన చెందవద్దని ప్రకటనలో పేర్కొంది.

**మూడు రెట్లు పెరిగిన కొనుగోళ్లు :** పెట్రోల్, డీజిల్ దొరకదన్న భయంతో కొనుగోళ్లు దాదాపు 2.5 నుంచి 3 రెట్ల వరకు పెరిగాయని దీంతో తాత్కాలికంగా పలు రిటైల్ ఔట్‌లెట్లలో ఇంధన నిల్వలు తగ్గిపోవటానికి కారణమని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎలాంటి ఇంధన కొరత లేదని హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, బీపీసీఎల్ వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపింది. సప్లై చైన్ సాధారణంగానే పనిచేస్తోందని వివరించింది. ప్రజలు ఆందోళన చెంది అనవసరంగా ఇంధన కొనుగోళ్లు చేయవద్దని తెలంగాణ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ కోరింది. కంటైనర్లలో, క్యాన్‌లలో పెట్రోల్, డీజిల్‌ను నిల్వ చేయవద్దని పేర్కొంది. అవసరం మేరకు ఇంధన కొనుగోళ్లు చేసుకోవాలని కోరింది. అందరం కలిసికట్టుగా ఉండి ఎలాంటి ఇబ్బంది లేకుండా పనిచేసుకుందామని పిలుపునిచ్చింది.

**కొత్త నిబంధన కారణంగా :** గతంలో ఇంధన సంస్థలు నగదు తీసుకోకుండానే ముందుగా పెట్రోల్, డీజిల్‌ను సమరఫరా చేసేవి. అయితే ఈ నగదులు ఒకటి లేదా రెండు రోజుల్లో బంకుల యజమానులు పెట్రోల్ సంస్థలకు చెల్లించేవారు. ఈ విధానంతో పెట్రోల్ బంకు యజమానులకు సైతం సౌకర్యంగా ఉండేది. అయితే ఒక్క సారిగా నిబంధనలను మార్చారు. దీంతో గత మూడు నాలుగు రోజులుగా ఇంధనానికి సరిపడ సొమ్మును ముందుగానే చెల్లించమని బంకు యజమానులకు ఇంధన సంస్థలు తెలిపాయి. అలా చెల్లిస్తేనే సరఫరా చేస్తామని స్పష్టం చేశాయి.నగదు చెల్లించలేని పలు బంకులకు ఇంధన సరఫరా నిలిచిపోయింది. పాత బకాయిలు చెల్లించడంతో పాటు కొత్త స్టాక్‌కు డబ్బులు ముందే చెల్లించలేకపోవడంతో నగర వ్యాప్తంగా అనేక చోట్ల బంకులను మూసివేశారు. దీంతో నగరంలోని మిగతా పెట్రోల్ బంకులపై ఒక్కసారిగా ఒత్తిడి పెరిగింది. తెచ్చిన స్టాక్ మొత్తం ఒక్క రోజులోనే పూర్తయింది. మరోసారి స్టాక్ వచ్చేవరకు ఈ బంకులు సైతం మూత పడుతున్నాయి.

**పెరిగిన ట్రాఫిక్ సమస్యలు :** నగరంలో మంగళవారం ఉదయం నుంచి బంకులకు వాహన తాకిడి ప్రారంభమైంది. దీంతో నగరంలో కూకట్‌పల్లి, సికింద్రాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్, మాదాపూర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. పుకార్లను నమ్మవద్దుంటూ వాహనదారులను బంకుల నుంచి వెనక్కి పంపించి, ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దే ప్రయత్నం చేయాల్సి వచ్చింది.

**ఆందోళన వద్దు కొరత లేదు :** హైదరాబాద్ వ్యాప్తంగా ఎక్కడా పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ (ఎల్‌పీజీ) కొరత లేదని పౌర సరఫరాల శాఖ వెల్లడించింది. డిపోల వద్ద తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొంది. ప్రజలు భయపడి అనవసరంగా తమ వాహనాల ట్యాంకులు నింపుకోవడానికి ఒక్కసారిగా పెట్రోల్ బంకులకు చేరుకోవడం వల్లే కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం ఉన్నట్లు చెప్పింది. ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు ముందస్తు చెల్లింపు విధానాల్లో చేసిన కొన్ని మార్పుల వల్ల స్థానిక డీలర్లకు చిన్నపాటి తాత్కాలిక సమస్య ఏర్పడిందని సరఫరాలో ఎలాంటి లోపం లేదని ఆ శాఖ చెబుతోంది.


# మత సామరస్యానికి ప్రతీకగా మూసీ

**ఓంకారేశ్వర మందిర నిర్మాణానికి ప్రణాళికలు**

**మచిలేశ్వర ఆలయం వద్ద నూతనంగా ఓంకారేశ్వర మందిరం నిర్మాణం**

**నది మధ్యలో 100 అడుగుల శివుని విగ్రహం ఏర్పాటు**

**ఈనెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్‌రెడ్డి**



మూసీ నది పరివాహక ప్రాంతాన్ని మత సామరస్యానికి ప్రతీకగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ శివాలయ నిర్మాణ పనుల ప్రాజెక్టు శ్రీకారం చుట్టనుంది. ఈ నిర్మాణంలో భాగంగా గండిపేట మండలం మంచిరేవుల గ్రామ పరిధిలోని 800 ఏళ్ల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయాన్ని, 1400 సంవత్సరాల నాటి మచిలేశ్వర ఆలయం వద్ద నూతంగా ఓంకారేశ్వర మందిరాన్ని నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించింది.ఆలయ నిర్మాణశైలి ఖరారు చేసేందుకు కర్ణాటకలోని శృంగేరి శారదాపీఠం జగద్గురువుల సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ ఆలయ నిర్మాణ పనులకు వీరభద్రస్వామి దేవాలయ ప్రాంతంలో ఈ నెల 28న ఉదయం 8.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో శృంగేరిపీఠం ముఖ్య ప్రతినిధులు పాల్గొంటారు. వివరాల్లోకి వెళితే,

**అభివృద్ధికి తొలి మెట్టు :** హైదరాబాద్ నగరానికి పశ్చిమాన ఉన్న జంట జలాశయాల నుంచి తూర్పున ప్రతాపసింగారం వరకు హైదరాబాద్ నగరంలో సుమారు 55 కిలోమీటర్ల పొడవున మూసీ నది ప్రవహిస్తోంది. ఈ పరిధిలోనే దేశంలోని నాలుగు ప్రధాన మతాలకు సంబంధించిన ప్రార్థనా మందిరాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి సంబంధించిన నిర్మాణాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకుంది. మంచిరేవులలోని పురాతన వీరభద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనితో పాటు నాగోల్‌లో చర్చి నిర్మాణం చేపట్టాలని, పురానాపూల్ వద్ద భారీ మసీదు నిర్మించాలని, గౌలిగూడ వద్ద గురుద్వారా కట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. జంట జలాశయాల నుంచి బాపూఘాట్ వరకు త్వరలో చేపట్టనున్న మూసీ తొలిదశ అభివృద్ధి పనులను చేపట్టనున్న విషయం తెలిసిందే. వీటిని ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపనతో ప్రారంభించబోతున్నారు.



**చరిత్రాత్మక మందిరాలు నిర్మాణం :** గండిపేట జలాశయానికి దిగువన గుట్టపై ఉన్న వీరభద్రస్వామి దేవాలయం కాకతీయుల కాలంలో నిర్మించారు. దీనికి సమీపంలో ఉన్న మచిలేశ్వర శివలింగాన్ని చాళుక్యులు ప్రతిష్ఠించారని ఆలయ నిర్వహకులు పరమేశ్వర్ వెల్లడించారు. ఈ దేవాలయాలను పునరుద్ధరించడంతో పాటు దీనికి సమీపంలో 8 ఎకరాల విస్తీర్ణంలో ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

**రెండో అతిపెద్ద గర్భాలయం :** ఈ నూతన ఆలయ నిర్ణాణంలో ఎత్తయిన గాలి గోపురాన్ని నిర్మించనున్నారు. దీనిలో నుంచి లోపలికి వెళితే వేర్వేరు మండపాలు దర్శనమిస్తాయి. అక్కడి నుంచి లేపలికి వెళితే ఓంకారేశ్వర మందిరం ఉంటుంది. దీనిలోని గర్భాలయ గోపురాన్ని 64 అడుగులు ఎత్తు, 14 అడుగులు పొడవు, 14 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నారు. తెలంగాణలో యాదగిరిగుట్ట గర్భాలయం తర్వాత ఓంకారేశ్వర స్వామి గర్భాలయమే పెద్దగా ఉండబోతుందని ప్రభుత్వం చెబుతోంది.

**దాతలు, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో :** ప్రాజెక్టుకు రూ.700 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. మూసీ నది అభివృద్ధి మొదటిదశలో ఆలయ నిర్మాణం భాగమని, వ్యయంలో దాతలు, ప్రైవేటు సంస్థలను భాగస్వామ్యం చేస్తామని ప్రభుత్వం అంటోంది. దీనిని పర్యాటకులు భక్తులు చేరుకునేందుకు వీలుగా ఓఆర్‌ఆర్ నుంచి ఈ మందిరానికి విశాలమైన రోడ్డు మార్గాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఆలయం వద్ద వెయ్యి నుంచి 2 వేల వాహనాలకు పార్కింగ్ వసతి కల్పిస్తామని పేర్కొంది. దిగువనున్న మూసీపై చిన్నపాటి ఆనకట్టను కట్టి నీటిని నిల్వ ఉంచే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపింది. అక్కడ నది మధ్యలో దీనిపై నిల్చున్న 100 అడుగుల శివుని విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. చుట్టూ పార్కులను అభివృద్ధి చేసి, బోటింగ్, ఇతర సౌకర్యాలను కల్పిస్తామని ప్రభుత్వం వెల్లడించింది.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో ఊరట

**మాజీ ఐఏఎస్ పిటిషన్ కొట్టేసిన న్యాయమూర్తి**

**పవన్ కల్యాణ్‌కు హైకోర్టులో ఊరట**

**మాజీ ఐఏఎస్ విజయ్‌కుమార్ పిటిషన్‌ను కొట్టివేత**

**సినిమాల్లో నటించకుండా నిలువరించాలని పిటిషన్**

**ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు సినిమాల్లో నటించడంపై నిషేధం లేదని తీర్పు**




డిప్యూటీ సీఎం బాధ్యతలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్‌ను సినిమాల్లో నటించకుండా నిలువరించాలంటూ మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు తీర్పు ఇచ్చారు.ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కల్యాణ్‌ను సినిమాల్లో నటించకుండా అడ్డుకోవాలని, సినిమా, వాణిజ్య కార్యక్రమాలను ప్రమోట్ చేసుకునేందుకు ఆయన ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఈ నేపథ్యంలో స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని మాజీ ఐఏఎస్ విజయ్‌కుమార్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఇటీవల జరిగిన విచారణలో పిటిషనర్ తరఫు న్యాయవాది బాల వాదనలు వినిపించారు.పిటిషన్‌లో పేర్కొన్న వివరాలిలా! ఇందులో ప్రధానంగా ఉప ముఖ్యమంత్రిగా పనిచేస్తూ పవన్ సినిమాల్లో నటించడం అనైతికమని మాజీ ఐఏఎస్ విజయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక వాణిజ్య కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. సినిమా టికెట్ ధర పెంపు విషయంలో నిబంధనలను పాటించలేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఓవైపు సినిమాల్లో నటించడం, మరోవైపు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం పరస్పర విరుద్ధమని పిటిషన్‌లో వివరించారు.అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివప్రతాప్ వేర్వేరు సందర్భాల్లో వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు వంటి ఉన్నత పదవుల్లో విధులను నిర్వర్తిస్తున్న వ్యక్తులు సినిమాల్లో నటించడంపై నిషేధం ఏమి లేదని హైకోర్టు తెలిపింది. మాజీ ముఖ్యమంత్రి, సినీ సీనియర్ నటుడు ఎన్టీఆర్ విషయంలో హైకోర్టు విస్తృత ధర్మాసనం ఈ విషయమై స్పష్టమైన తీర్పు ఇచ్చిందని వివరించారు. సినిమా నిర్మాత అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని హరిహర వీరమల్లు సినిమా టికెట్ ధరల పెంపునకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

**వ్యాజ్యాన్ని కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు:** అదే విధంగా టికెట్ ధరలు పెంచే విషయంలో ఉప ముఖ్యమంత్రికి సంబంధం లేదని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనేందుకు ఆధారాలు లేవని కోర్టుకు తెలిపారు. పిటిషనర్‌కు రాజకీయ పార్టీ ఉందని రాజకీయ కారణాలతో దాఖలు చేసిన వ్యాజ్యం ఇది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. వ్యాజ్యానికి విచారణార్హతే లేదన్నారు.ప్రాథమిక అంశాలపై పరిశీలన చేయకుండా పిటిషన్ దాఖలు చేసి, న్యాయస్థానం సమయాన్ని వృథా చేసినందుకు వ్యాజ్యాన్ని కొట్టేస్తూ పిటిషనర్‌కు భారీగా ఖర్చులు విధించండని కోరారు. ఇటీవల జరిగిన విచారణలో ఇరువైపు న్యాయవాదులు వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి తాజాగా వ్యాజ్యాన్ని కొట్టేస్తూ నిర్ణయాన్ని ప్రకటించారు.

**గతంలో సినిమాలపై పవన్ స్పందన:** పవన్ కల్యాణ్‌కు సినిమాల మీదున్న శ్రద్ధ, పరిపాలనపై లేదన్న వైఎస్సార్సీపీ నాయకుల విమర్శలపై డిప్యూటీ సీఎం తీవ్రంగా మండిపడ్డారు. వాళు మాత్రం పత్రికలు, టీవీలు, బోలెడు బినామీ కంపెనీలు నడుపుతూ వ్యాపారాలు చేస్తారని ఇంక అనేక ఆదాయమార్గాలు పెట్టుకుంటారు కానీ తాను సినిమాలు మానేయాలా అని మండిపడ్డారు.వాళ్లను సిమెంట్ ఫ్యాక్టరీలు, వ్యాపారాలు మూసేయమనండని పవన్ అన్నారు. తాను సినిమా షూటింగ్‌లు చేయడమే కనిపిస్తుంది తప్ప, వాళ్లు చేసేది కనిపించదా అని ధ్వజమెత్తారు. వాళ్లలా తనకు ఆస్తులు, స్థిరాస్తి వ్యాపారాల్లో పెట్టుబడులు లేవని, తప్పనిసరి పరిస్థితుల్లో సినిమాలు చేస్తున్నానని పవన్ వ్యాఖ్యానించారు.

# టెర్రర్ లింక్ కేసు మరొకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సయిదా బేగంను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న కౌంటర్ ఇంటెలిజెన్స్**

**పోలీసుల అదుపులో హైదరాబాద్ చంచల్‌గూడకు చెందిన సయిదా బేగం**

**తీవ్రవాద సంస్థల వైపు మళ్లించడంలో కీలకంగా వ్యవహరించిన సయిదా బేగం**



ఉగ్ర లింకుల కేసులో మరొకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడలోని సయిదా బేగం నివాసంలో ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం సయిదా బేగంకు పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చి, అదుపులోకి తీసుకున్నారు. సయిదా బేగంను విజయవాడకు తరలించారు.టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్ మహిళను విజయవాడ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ పోలీసులకు సమాచారమిచ్చి నిందితురాలిని విజయవాడకు తీసుకువచ్చారు. రహస్య ప్రాంతంలో ఆమెను ప్రశ్నిస్తున్నారు. విచారణ పూర్తయ్యాక సయిదాను విజయవాడ కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.మహారాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన సయిదా బేగం చాలా ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటోంది. గతంలో అనుమానంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు ఓసారి ఆమెను విచారణ చేశారు. అయినా ఏమాత్రం భయం లేకుండా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ యువకుల్ని టెర్రరిజం వైపు మళ్లిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

**ఆమె వెనుక ఓ విదేశీ హ్యాండ్లర్ :** విజయవాడలోని వించిపేటలో రెండు రోజుల క్రితం అరెస్టయిన ముగ్గురు యువకులకు ఉగ్రవాద భావజాలం ఎక్కించడంలో సయిదా కీలకపాత్ర పోషించినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సుమారు ఏడాదిగా వారితో ఆన్‌లైన్‌లో కమ్యూనికేట్ అవుతున్నట్లు తేల్చారు. సయిదా బేగం వెనుక ఓ విదేశీ హ్యాండ్లర్ ఉన్నట్లు పోలీసు విచారణలో తేలింది. వీళ్లతో పాటు మొత్తం 12 మంది సభ్యుల గ్యాంగ్ ఆన్‌లైన్‌లో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు అంచనాకు వచ్చారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి, 5 ప్రాంతాలకు పంపించారు.ఇప్పటికే ఈ కేసులో విజయవాడ ఉగ్ర లింకు కేసులో నిందితులు మహ్మద్ రెహ్మతుల్లా, మీర్జా సోహెల్, మహ్మద్ దానిష్‌లను విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఏప్రిల్ 6 వరకూ జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో వారిని విజయవాడ కేంద్ర కారాగారానికి తరలించారు. విచారణ సందర్భంగా న్యాయవాదిని నియమించుకున్నారా? అని నిందితులను న్యాయమూర్తి ప్రశ్నించగా, తాము నియమించుకోలేమని తెలిపారు. ఈ విషయాన్ని రాత పూర్వకంగా కోర్టుకు ఇవ్వాలని న్యాయస్థానం పేర్కొంది. నిందితులకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు ఇవ్వడంతో వారిని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు.పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకొని సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ ముగ్గురినీ విజయవాడ టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ సహా పలు సామాజిక మాధ్యమాల ద్వారా యువతను ఉగ్రవాద భావజాలం వైపు ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు.ఉగ్రవాద రిక్రూట్‌మెంట్, జిహాదీ కార్యకలాపాల కోసం అవసరమైన నిధులను వీరికి పాకిస్థాన్ హ్యాండర్లు సమకూరుస్తున్నట్లు నిఘా వర్గాలకు సమాచారం ఉంది. ఏపీలోనే కాకుండా దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులతో వీరు గ్రూప్‌లను ఏర్పాటు చేసి, అందులో ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, వారు ఉగ్రవాదుల కోసం సన్నద్ధమయ్యేలా పురిగొల్పుతున్నట్లు విచారణలో తేలింది.

**యువతను తప్పుదారి పట్టిస్తూ :** ఉగ్రవాద నెట్‌వర్క్‌లోని మిగతా వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు సామాజిక మాధ్యమాల్లో నిర్వహించే ఖాతాలు, వెబ్‌సైట్లు వంటి వాటిని యువత అనుసరించొద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇవి విద్వేషపూరిత భావజాలాన్ని ప్రేరేపించి దేశ స్థిరత్వాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, సామాజిక మాధ్యమాల ద్వారా యువతను తప్పుదారి పట్టిస్తున్న దేశ ద్రోహ శక్తుల నుంచి దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు.

# మొయినాబాద్ డ్రగ్ కేసు - పక్కా ఆధారాలతో పోలీసుల విచారణ, నోరు విప్పని నిందితులు

**మత్తు పదార్థాల కొనుగోళ్లు, ఎప్పుడు ఎలా డెలివరీ అయింది?**

**నగదు బదిలీపై ఆధారాలతో ప్రశ్నించడంతో నిందితుల మౌనం**

**కాల్‌డేటా, వాట్సాప్ చాటింగ్, నగదు లావాదేవీల వివరాలు**



డ్రగ్స్ పార్టీ, కాల్పుల వ్యవహారంలో బీఆర్ఎస్ నేత, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇతర నిందితుల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. డ్రగ్ పెడ్లర్లు, వారి సహాయకులుగా పనిచేసే వారితో నిందితుల్లో కొందరికి నేరుగా సంబంధాలు ఉన్నట్లు బయటపడుతోంది. పోలీసులు ఇందుకు సంబంధించి ఆధారాలు సేకరించారు.


**పక్కా ఆధారాలతో విచారణ :** మాదకద్రవ్యాలు, కాల్పుల కేసులో ముగ్గురు ప్రధాన నిందితులు రోహిత్‌రెడ్డి, ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, దిల్లీ వ్యాపారి నమిత్ శర్మను తొలిరోజు కస్టడీలో పోలీసులు ప్రశ్నించారు. హైదరాబాద్‌కు చెందిన డ్రగ్ పెడ్లర్ రాకేశ్‌వర్మ ఆదేశాలతో అభిషేక్‌సింగ్, మరికొందరి నుంచి మత్తు పదార్థాల కొనుగోళ్లు, ఎప్పుడు ఎలా డెలివరీ అయింది. నగదు బదిలీకి సంబంధించి పక్కా ఆధారాలతో ప్రశ్నించడంతో నిందితులు చాలాసార్లు మౌనం వహించినట్టు తెలుస్తోంది. కొన్ని రోజుల కాల్‌డేటా, వాట్సాప్ చాటింగ్, డబ్బు బదిలీకి, బ్యాంకు లావాదేవీల వివరాలను నిందితులకు చూపించడంతో విస్తుపోయినట్టు తెలుస్తోంది. రాకేశ్‌వర్మతో నిందితుల్లో కొందరు కాల్స్ మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. కొన్ని విషయాల గురించి గుర్తులేదని చెప్పగా పోలీసులు కొన్ని ఆధారాలు చూపించినట్లు సమాచారం.

**పోలీసుల ప్రశ్నలకు రోహిత్‌రెడ్డి మౌనం :** కోర్టు అనుమతితో ఈ కేసులో రిమాండులో ముగ్గురు నిందితుల్ని చంచల్‌గూడ నుంచి రోహిత్‌రెడ్డి, ఆయన సోదరుడు రితేశ్‌రెడ్డి, దిల్లీ వ్యాపారి నమిత్ శర్మను కస్టడీకి తీసుకున్న పోలీసులు మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం భోజన విరామ సమయం మినహా సాయంత్రం 7 గంటల వరకూ నిందితులను విచారించారు. కొద్దిసేపు న్యాయవాదుల సమక్షంలో ప్రశ్నించారు. తొలుత రోహిత్‌రెడ్డి, రితేశ్, నమిత్‌శర్మను వేర్వేరుగా విచారించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి కొన్ని ప్రశ్నలకు మౌనంగా ఉన్నట్లు తెలిసింది.తొలుత డ్రగ్స్ పెడ్లర్లతో తనకెలాంటి సంబంధం లేదని రోహిత్‌రెడ్డి చెప్పగా పోలీసులు వాట్సాప్ కాల్స్, నగదు బదిలీలకు సంబంధించి లావాదేవీలను చూపించడంతో సమాధానం ఇవ్వలేదని తెలిసింది. ఆ తర్వాత ముగ్గుర్నీ కలిపి విచారించి మరికొన్ని సమాధానాలు రాబట్టారు. మద్యం మత్తులోనే కాల్పులు జరిపానని నమిత్‌శర్మ చెప్పినట్లు తెలుస్తోంది. తాము పోలీసులవైపు కాల్చాలని ఆదేశాలివ్వలేదని, మత్తులో విచక్షణ కోల్పోయి చేశాడని రోహిత్, రితేశ్ చెప్పినట్లు సమాచారం.

**పరారీలో ఉన్నవారి కోసం గాలింపు :** మధ్యాహ్నం వరకూ సిట్‌సభ్యులు యోగేశ్ గౌతమ్, శిరీష తదితరులు ప్రశ్నించగా ఆ తర్వాత సిట్ పర్యవేక్షకుడు ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్‌బాబు సమక్షంలో విచారణ జరిగింది. ఇతర నిందితులైన బెంగళూరుకు చెందిన న్యాయవాది కౌశిక్‌రవి, వ్యాపారి అర్జున్‌రెడ్డి మరో ఇద్దరిని పోలీసులు విచారించారు. పరారీలో ఉన్న రాకేశ్‌వర్మ, అభిషేక్‌సింగ్, మరొకరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. తొలిరోజు నిందితుల విచారణ అనంతరం సిట్ సభ్యులు డీసీపీ యోగేశ్ గౌతమ్, శిరీష, తెలంగాణ ఈగల్ డీఎస్పీలు, ఇతర అధికారులతో సుధీర్‌బాబు భేటీ అయ్యారు. విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలు తదుపరి కార్యాచరణపై చర్చించారు.

**వారి మధ్య స్నేహం ఎలా మొదలైంది? :** మొయినాబాద్ ఫాంహౌజ్ డ్రగ్స్ పార్టీ కేసులో సిట్ దర్యాప్తును మరింత వేగవంతం చేసింది. మొత్తం 11 మంది నిందితుల మధ్య ఆర్థిక లావాదేవీలపై దృష్టి సారించిన అధికారులు, వారి బ్యాంకు అకౌంట్స్‌ను లావాదేవీలను నిశితంగా పరిశీలిస్తున్నారు. నిందితుల్లో ఒక్కొక్కరిదీ వేర్వేరు ప్రాంతాలు, ఒక్కో వ్యాపారమైన వారి మధ్య స్నేహం ఎలా మొదలైంది? అసలు దీని వెనుక ఉన్న ఆర్థిక లావాదేవీలు, వ్యాపార సంబంధాలపై విచారిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి మార్చి 14వ తేదీన సాయంత్రం డ్రగ్స్ పార్టీ జరిగేటప్పుడు పోలీసులు వచ్చే ముందు తుపాకీతో కాల్పులు ఎందుకు జరపాల్సి వచ్చిందనే దానిపై నిందితులను పక్కా ఆధారాలతో విచారిస్తున్నారు.

# యూపీఐ పిన్ మర్చిపోయారా అయితే ఈ ట్రిక్ తో ఈజీగా పేమెంట్ చేయండి




సాధారణంగా మనం యూపీఐ ద్వారా ఎవరికైనా డబ్బులు పంపాలన్నా లేదా షాపింగ్‌లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలన్నా పిన్ ఎంటర్ చేయడం తప్పనిసరి. అయితే అత్యవసర సమయంలో చాలామంది పిన్ నంబర్ మర్చిపోవడం లేదా తప్పుగా ఎంటర్ చేయడం వల్ల లావాదేవీలు ఫెయిల్ అవుతుంటాయి. ఈ సమస్యకు పరిష్కారంగా కి చెందిన భీమ్ యాప్ ఒక అదిరిపోయే ఫీచర్‌ను తీసుకువచ్చింది. ఇకపై మీరు పిన్ ఎంటర్ చేయకుండానే కేవలం మీ వేలిముద్ర లేదా ఫేస్ లాక్‌తో పేమెంట్స్ పూర్తి చేయవచ్చు.నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ అయిన , భీమ్ యాప్‌లో బయోమెట్రిక్ అథెంటికేషన్ సౌకర్యాన్ని కల్పించింది. దీని ద్వారా వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లోని ఫింగర్‌ప్రింట్ లేదా ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) ఉపయోగించి రూ. 5,000 వరకు లావాదేవీలు జరపవచ్చు. దీనివల్ల పిన్ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం లేకుండానే రోజువారీ చిన్న చిన్న చెల్లింపులను వేగంగా పూర్తి చేయవచ్చు.ఈ ఫీచర్ ఎందుకు ఉపయోగకరంచాలా సందర్భాల్లో మనం పిన్ నంబర్ తప్పుగా ఎంటర్ చేయడం వల్ల బ్యాంక్ అకౌంట్ బ్లాక్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ కొత్త విధానం వల్ల అటువంటి ఇబ్బందులు ఉండవు. ఆన్‌లైన్ షాపింగ్, కిరాణా కొట్టులో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం లేదా స్నేహితులకు డబ్బులు పంపడం వంటి పనులకు ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. ఇది కేవలం సులభం మాత్రమే కాదు, పిన్ నంబర్ ఇతరులకు తెలిసే ప్రమాదం ఉండదు కాబట్టి మరింత సురక్షితం కూడా.ఈ ఫీచర్ ను ఎనేబుల్ చేయడం ఎలామీరు కూడా ఈ సదుపాయాన్ని పొందాలనుకుంటే, కింది స్టెప్స్ ఫాలో అవ్వండి:ముందుగా మీ మొబైల్‌లో ఓపెన్ చేయండి.యాప్‌లో ఉన్న మీ్రాతీశీటఅశ్రీవ విభాగంలోకి వెళ్లండి.మీరు వాడుతున్న సెలెక్ట్ చేసుకోండి.అక్కడ ఉన్న ఆప్షన్‌ను ఎంచుకోండి.మీ ఫోన్ ఫింగర్‌ప్రింట్ లేదా ఫేస్ ఐడిని ధృవీకరించండి. అంతే! ఇకపై మీరు ₹5,000 లోపు చేసే చెల్లింపులకు పిన్ అవసరం లేకుండానే ఫింగర్‌ప్రింట్ వాడవచ్చు.బ్యాంక్ టు బ్యాంక్ కూడా..భీమ్ అనేది కేవలం ఒక వాలెట్ కాదు, ఇది నేరుగా బ్యాంక్ టు బ్యాంక్ బదిలీలను అనుమతించే ఒక యూపీఐ అప్లికేషన్.ఇంటర్నెట్ లేకుండా: మీకు ఇంటర్నెట్ లేకపోయినా లి99చ డయల్ చేయడం ద్వారా ఆఫ్‌లైన్‌లో కూడా భీమ్ సేవలను పొందవచ్చు.ఛార్జీలు: ఈ యాప్ ద్వారా లావాదేవీలు చేయడానికి ఎటువంటి అదనపు రుసుము ఉండదు (మీ బ్యాంక్ నిబంధనలను ఒకసారి సరిచూసుకోండి).డబ్బు పంపే పద్ధతులు: యూపీఐ ఐడి , మొబైల్ నంబర్ లేదా బ్యాంక్ అకౌంట్ నంబర్ , ఐఎఫ్ఎస్సీ కోడ్ ఉపయోగించి డబ్బు పంపవచ్చు.డిజిటల్ చెల్లింపులను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. మీరు కూడా పిన్ నంబర్ మర్చిపోయి ఇబ్బంది పడకుండా ఉండాలంటే, వెంటనే భీమ్ యాప్‌లో ఈ బయోమెట్రిక్ అథెంటికేషన్‌ను సెట్ చేసుకోండి. ఇది మీ సమయాన్ని ఆదా చేయడమే కాకుండా.. పేమెంట్ అనుభవాన్ని మరింత స్మూత్‌గా మారుస్తుంది.

# బ్యాంకులో లాకర్ దొరకకపోతే బంగారం ఎక్కడ దాచుకోవాలి

## బెస్ట్ ఆప్షన్స్ ఇవే!



ఒకప్పుడు బ్యాంక్ ఖాతా ఉంటే చాలు.. బ్యాంక్ లాకర్ తీసుకోవడం చాలా సులభంగా ఉండేది. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. మీ బంగారు ఆభరణాలు లేదా విలువైన పత్రాలను దాచుకోవడానికి లాకర్ కావాలని బ్యాంకుకు వెళ్తే.. "ప్రస్తుతానికి ఖాళీ లేదు, వెయిటింగ్ లిస్ట్ ఉంది" అనే సమాధానమే వినిపిస్తోంది. అసలు బ్యాంకుల్లో లాకర్ల కొరత ఎందుకు ఏర్పడింది? ఒకవేళ బ్యాంకులో లాకర్ దొరకకపోతే మన విలువైన వస్తువులను ఎక్కడ దాచుకోవాలి? ఈ అంశాలపై పూర్తి విశ్లేషణ మీకోసం.బ్యాంకుల్లో లాకర్ల కొరతకు ప్రధాన కారణాలుభారతదేశంలో పెరుగుతున్న సంపద, ముఖ్యంగా బంగారంపై ఉన్న మక్కువ వల్ల లాకర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అయితే డిమాండ్ కు తగ్గట్టుగా బ్యాంకులు లాకర్ల సంఖ్యను పెంచడం లేదు. దీనికి కొన్ని ప్రధాన కారణాలు ఉన్నాయి..లాభదాయకం కాదు: బ్యాంకులకు రుణాలు ఇవ్వడం లేదా డిపాజిట్లు సేకరించడం వల్ల వచ్చే లాభం లాకర్ల వల్ల రాదు. లాకర్ నిర్వహణకు అయ్యే ఖర్చుతో పోలిస్తే.. వాటి ద్వారా వచ్చే అద్దె ఆదాయం చాలా తక్కువ.రియల్ ఎస్టేట్ ఖర్చులు: మెట్రో నగరాల్లో బ్యాంక్ బ్రాంచ్ విస్తీర్ణం పెంచడం చాలా ఖరీదైన వ్యవహారం. సెక్యూర్డ్ వాల్ట్స్ నిర్మించడానికి ప్రత్యేకమైన మౌలిక సదుపాయాలు , స్థలం అవసరం.కఠినమైన రూల్స్: 2023-2025 మధ్య కాలంలో ఆర్‌బీఐ అనేక కొత్త నిబంధనలను తెచ్చింది. బయోమెట్రిక్ యాక్సెస్, నిరంతర సీసీటీవీ రికార్డింగ్, ప్రతి లావాదేవీకి ఎస్ఎంఎస్/ఈమెయిల్ అలర్ట్స్ పంపడం బ్యాంకులకు అదనపు భారంగా మారింది.సెలెక్టెడ్ కస్టమర్లకే ప్రాధాన్యతఅధికారికంగా ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం.. ఏదైనా బ్యాంక్ ప్రోడక్ట్ (ఇన్సూరెన్స్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్) కొంటేనే లాకర్ ఇస్తామని బ్యాంకులు చెప్పకూడదు. కానీ, అనధికారికంగా మాత్రం, బ్యాంకుతో మంచి సంబంధాలు ఉన్న లేదా ఇన్వెస్ట్‌మెంట్‌లు చేసే కస్టమర్లకే లాకర్లు కేటాయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనివల్ల మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాల వారికి లాకర్ సేవలు అందుబాటులో లేకుండా పోతున్నాయి.బ్యాంక్ లాకర్ కు ప్రత్యామ్నాయాలు ఏంటిబ్యాంకుల్లో లాకర్ దొరకని వారు ఇప్పుడు ప్రైవేట్ లాకర్ సదుపాయాల వైపు చూస్తున్నారు. ప్రస్తుతం మన దేశంలో కొన్ని ప్రముఖ సంస్థలు అత్యున్నత భద్రతతో లాకర్ సేవలను అందిస్తున్నాయి.. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన లాకర్ వ్యవస్థలను ప్రధాన నగరాల్లో నిర్వహిస్తోంది. స్విస్ తరహా భద్రతతో 24/7 అందుబాటులో ఉండే ఆటోమేటెడ్ వాల్ట్స్. ఢిల్లీ వంటి నగరాల్లో బంగారం, విలువైన వస్తువుల భద్రత కోసం ప్రత్యేక సేవలు అందిస్తోంది ప్రైవేట్ లాకర్ల వల్ల ప్రయోజనాలు - నష్టాలుప్రైవేట్ వాల్ట్స్‌లో మీకు 24 గంటలూ యాక్సెస్ ఉంటుంది. అధునాతన బయోమెట్రిక్ సెక్యూరిటీ లభిస్తుంది. అయితే, ఇవి బ్యాంక్ లాకర్ల కంటే ఖరీదైనవి. అంతేకాకుండా, బ్యాంకులు ఆర్‌బీఐ పర్యవేక్షణలో ఉంటాయి కాబట్టి ఒక రకమైన సంస్థాగత భద్రత ఉంటుంది. ఇది ప్రైవేట్ సంస్థల్లో కొంత తక్కువగా ఉండవచ్చు. అందుకే ప్రైవేట్ లాకర్ వాడేవారు తమ వస్తువులకు విడిగా 'ఇన్సూరెన్స్' (భీమా) చేయించుకోవడం చాలా అవసరం.ఒకప్పుడు బ్యాంక్ లాకర్ అనేది ప్రాథమిక సదుపాయం. కానీ, నేడు అది ఒక విలాసంగా మారుతోంది. మీకు బ్యాంకులో లాకర్ దొరకని పక్షంలో, మీ భద్రతా అవసరాలను బట్టి నమ్మకమైన ప్రైవేట్ సంస్థలను ఎంచుకోవడం మంచిది. అయితే ఏ నిర్ణయం తీసుకున్నా, భద్రత, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించండి.

# ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది

## అణ్వాయుధాలు విడిచిపెడుతోంది ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికా - ఇరాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతల్లో ఒక కీలకమైన మలుపు చోటుచేసుకున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. అణ్వాయుధాల తయారీ విషయంలో ఇరాన్ వెనక్కి తగ్గిందని.. ఆ దేశం ఎప్పటికీ అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయబోదని అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం అంతర్జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వైట్ హౌస్‌లో జరిగిన ఒక అధికారిక కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు.. ఇరు దేశాల మధ్య జరుగుతున్న చర్చల పురోగతికి అద్దం పడుతున్నాయి.ఇరాన్‌తో జరుగుతున్న చర్చల సారాంశాన్ని వివరిస్తూ.. ఆ దేశం తన అణు కాంక్షను విరమించుకోవడానికి సిద్ధంగా ఉందని ట్రంప్ స్పష్టం చేశారు. "గుర్తుంచుకోండి, వారి వద్ద అణ్వాయుధం ఉండకూడదనే ప్రాథమిక అంశంతోనే ఈ చర్చలన్నీ మొదలయ్యాయి. తమ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండకూడదని వారు అంగీకరించారు. దానికి వారు ఒప్పుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అధికారులు బహిరంగంగా ఈ విషయాన్ని ఖండించినప్పటికీ.. టెహ్రాన్ ఇప్పుడు అత్యంత "వివేకంతో", "హేతుబద్ధంగా" మాట్లాడుతోందని ఎతీబఎజూ అభిప్రాయపడ్డారు. ఇది కేవలం మాటలకే పరిమితం కాకుండా, ఒక నిశ్చయాత్మకమైన ఒప్పందం వైపు అడుగులు పడుతున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాకు ఇరాన్ వ్యవహారాల్లో పూర్తి స్వేచ్ఛ ఉందని, తాము అనుకున్నది సాధించగలమని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇరాన్ నాయకత్వం ప్రస్తుతం తీవ్ర ఒత్తిడిలో ఉందని, అందుకే వారు అమెరికాతో ఒక గౌరవప్రదమైన ఒప్పందానికి రావాలని ఎంతగానో పరితపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో ఎవరితో మాట్లాడాలో తెలియని అనిశ్చితి ఉండేదని, కానీ ఇప్పుడు అమెరికా సరైన వ్యక్తులతోనే సంప్రదింపులు జరుపుతోందని ఆయన వివరించారు. ఈ చర్చల బృందంలో జేడీ వాన్స్, మార్కో రూబియో, స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ వంటి కీలక నేతలు ఉండటం గమనార్హం.అమెరికా నష్టపరిహారం ఇచ్చేదాకా యుద్ధం ఆపే సమస్యే లేదు.. సూటిగా వార్నింగ్ ఇచ్చిన ఇరాన్.. అమెరికా నష్టపరిహారం ఇచ్చేదాకా యుద్ధం ఆపే సమస్యే లేదు.. సూటిగా వార్నింగ్ ఇచ్చిన ఇరాన్..మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితుల మధ్య.. ఇరాన్ పొరుగు దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్‌ల ప్రతిస్పందనను ట్రంప్ ప్రత్యేకంగా ప్రశంసించారు. క్షిపణి, డ్రోన్ దాడుల వంటి ముప్పులు పొంచి ఉన్నప్పటికీ.. ఈ దేశాలు చూపుతున్న పరిణతి అద్భుతమని ఆయన కొనియాడారు. ఇరాన్ ఒక ఒప్పందానికి రావడం వల్ల కేవలం అమెరికాకే కాకుండా, మొత్తం గల్ఫ్ ప్రాంతానికి స్థిరత్వం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ కొత్త కార్యదర్శిగా సెనేటర్ మార్క్‌వేన్ ముల్లిన్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు, అమెరికా విదేశాంగ విధానంలో రాబోయే మార్పులకు సంకేతంగా కనిపిస్తున్నాయి. ఇరాన్ ఒక ఒప్పందానికి రావడానికి చూపిస్తున్న ఆసక్తిని ట్రంప్ "అద్భుత విజయం"గా అభివర్ణించారు. అయితే, గతంలో కుదిరిన అణు ఒప్పందాల అనుభవాల దృష్ట్యా, ఇరాన్ తన మాట మీద ఎంతవరకు నిలబడుతుందనేది వేచి చూడాలి. ప్రస్తుతం అమెరికా యంత్రాంగం చూపిస్తున్న దౌత్యపరమైన చొరవ, ఇరాన్ అణు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందో లేదో కాలమే నిర్ణయిస్తుంది.

## భారతదేశంలో లాక్‌డౌన్ గూగుల్‌లో తెగ వెతికేస్తున్న నెటిజన్లు

### వెస్ట్ ఆసియా దేశాల్లో ఎమర్జెన్సీ ప్రకటన..




పశ్చిమ ఆసియాలో ప్రస్తుతం అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం.. రోజురోజుకూ తీవ్రమవుతున్న సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా గొలుసును అతలాకుతలం చేస్తోంది. హార్ముజ్ జలసంధి వంటి వ్యూహాత్మక మార్గాలు మూతపడటంతో ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ అశాంతికి తక్షణమే ముగింపు పలికే సూచనలు కనిపించకపోవడంతో.. ముఖ్యంగా ఆసియా దేశాలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ప్రతి వారం గడిచేకొద్దీ ఈ పరిస్థితి నెమ్మదిగా ముదురుతున్న భారీ సంక్షోభంలా మారుతోంది. ఇది గతంలో మనం కోవిడ్-19 సమయంలో చూసిన లాక్‌డౌన్ వంటి పరిస్థితులను గుర్తుకు తెస్తోంది.అంతర్జాతీయ ఇంధన సంస్థ ఈ పరిణామాలను దశాబ్దాలలో సంభవించిన అత్యంత భయంకరమైన ఇంధన సంక్షోభంగా అభివర్ణించింది. గణాంకాల ప్రకారం.. ప్రపంచం ప్రస్తుతం రోజుకు సుమారు 11 మిలియన్ బ్యారెళ్ల చమురును కోల్పోతోంది. ఇది 1970ల నాటి చమురు సంక్షోభాల సమయంలో ఉన్న 5 మిలియన్ బ్యారెళ్ల నష్టం కంటే రెట్టింపు కంటే ఎక్కువే. ఈ స్థాయి అంతరాయం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పునాదులను కదిలిస్తోంది.దీని ప్రభావంతో ఇప్పటికే పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ వంటి దేశాలు అత్యవసర పరిస్థితిని ప్రకటించగా, శ్రీలంక, వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు ఇంధన పొదుపు కోసం కఠినమైన ఆంక్షలు అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా ఫిలిప్పీన్స్ తన 45 రోజుల ఇంధన నిల్వలను కాపాడుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాలకు నాలుగు రోజుల పని వారం, ప్రయాణాలపై ఆంక్షలు విధించింది.భారతదేశం కూడా ఈ సంక్షోభ ప్రభావాన్ని ఇప్పటికే క్షేత్రస్థాయిలో అనుభవిస్తోంది. హార్ముజ్ జలసంధి ద్వారా సరఫరాలో అంతరాయం కలగడం వల్ల దేశంలోని అనేక నగరాల్లో వంటగ్యాస్ సిలిండర్ల కోసం భారీ క్యూలు కనిపిస్తున్నాయి. కొత్త కనెక్షన్ల నిలిపివేత, బ్లాక్ మార్కెట్‌లో ధరల పెరుగుదల వంటివి వ్యవస్థలోని ఒత్తిడిని సూచిస్తున్నాయి. సమ్మర్‌లో లాక్‌డౌన్ వస్తుందా? మోదీ హెచ్చరికల వెనుక అసలు అర్థం ఇదేనాదీనిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం ఎగుమతుల కంటే దేశీయ అవసరాలకే ప్రాధాన్యతనిస్తోంది. పారిశ్రామిక అవసరాలకు గ్యాస్ సరఫరాను తగ్గించి, గృహ అవసరాలకు మళ్లించడంతో పాటు, భయాందోళనలతో అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేయవద్దని పౌరులకు విజ్ఞప్తి చేస్తోంది. పరిస్థితిని అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రత్యేక సాధికార బృందాలను కూడా ఏర్పాటు చేసింది.ఇదే సమయంలో, దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారనే ప్రచారం సోషల్ మీడియాలో జోరందుకుంది. ముఖ్యంగా 2020 నాటి లాక్‌డౌన్ వార్షికోత్సవం, ప్రధాని మోదీ పార్లమెంటులో చేసిన "కోవిడ్ కాలం నాటిలాగే సిద్ధంగా ఉండాలి" అనే వ్యాఖ్యలు ఈ భయాలను మరింత పెంచాయి.దీనివల్ల గూగుల్‌లో "భారతదేశంలో లాక్‌డౌన్" అనే పదం టాప్ సెర్చ్‌లలో నిలిచింది. అయితే, ప్రభుత్వం ప్రస్తుతానికి అటువంటి కఠిన నిర్ణయాలేవీ తీసుకోలేదు. ప్రధాని తన ప్రసంగంలో ఇంధన సరఫరా సజావుగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు సంసిద్ధంగా, ఐక్యంగా ఉండాలని మాత్రమే కోరారు.క్లుప్తంగా చెప్పాలంటే.. పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు కోవిడ్ తరహాలో ప్రజలను ఇళ్లకే పరిమితం చేసే లాక్‌డౌన్‌లకు దారితీసే అవకాశం ప్రస్తుతానికి లేదు. ఇప్పుడు అమలు చేస్తున్న ఆంక్షలన్నీ కేవలం శక్తిని ఆదా చేయడానికి ఉద్దేశించినవి మాత్రమే. అయితే, ఈ సంక్షోభం గనుక సుదీర్ఘకాలం కొనసాగితే ప్రపంచ దేశాలు తీవ్రమైన ఆర్థిక మందగమనాన్ని లేదా మాంద్యాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చు. ఇది భౌతికపరమైన లాక్‌డౌన్ కాకపోయినా, ఆర్థికంగా ప్రజలపై అంతకంటే ఎక్కువ ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది.

## హార్ముజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన

### శత్రుదేశాల నౌకలకు ప్రవేశం లేదని స్పష్టం చేసిన టెహ్రాన్




అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' జలసంధి గుండా నౌకల రాకపోకలపై ఇరాన్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితికి కీలక సమాచారాన్ని అందించింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో.. వ్యూహాత్మకమైన ఈ జలసంధిని తాము పూర్తిగా మూసివేయలేదని స్పష్టం చేసింది. అయితే, కేవలం శత్రుత్వం లేని నౌకలకు మాత్రమే ఈ మార్గం ద్వారా ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, అంతర్జాతీయ నౌకాయాన సంస్థకు పంపిన లేఖలో ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది.నౌకలు ఈ జలసంధి గుండా ప్రయాణించాలంటే ఇరాన్ అధికారులు విధించిన కొన్ని కఠిన నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా ప్రతి నౌక తప్పనిసరిగా ఇరాన్ అధికారులతో ముందస్తుగా సమన్వయం చేసుకోవాలని, వారి అనుమతి లేనిదే ప్రవేశం ఉండదని టెహ్రాన్ నిబంధన విధించింది. ముఖ్యంగా ఇరాన్‌పై దాడుల్లో పాల్గొనే లేదా దాడులకు మద్దతు ఇచ్చే దేశాల నౌకలకు అనుమతి నిరాకరించబడింది. నౌకలు ప్రయాణించే సమయంలో ఇరాన్ ప్రకటించిన భద్రతా, రక్షణ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాల్సి ఉంటుంది.ఈ లేఖలో ఇరాన్ ఒక విషయాన్ని అత్యంత స్పష్టంగా వెల్లడించింది. అమెరికా, ఇజ్రాయెల్‌కు చెందిన లేదా ఆ దేశాలతో సంబంధం ఉన్న నౌకలను తాము "శత్రు నౌకలు"గా పరిగణిస్తామని పేర్కొంది. వీటితో పాటు ఇరాన్‌పై దాడులకు సహకరించే ఏ ఇతర దేశాల నౌకలకైనా తమ జలాల గుండా ప్రయాణం చేసే హక్కు ఉండదని టెహ్రాన్ హెచ్చరించింది. తమ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, జాతీయ భద్రతను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని ఇరాన్ తన లేఖలో ఘాటుగా స్పష్టం చేసింది.ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది..అణ్వాయుధాలు విడిచిపెడుతోంది..ట్రంప్ సంచలన ప్రకటన..ఇరాన్ మా షరతులకు ఒప్పుకుంది..అణ్వాయుధాలు విడిచిపెడుతోంది..ట్రంప్ సంచలన ప్రకటన..ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా రవాణా అయ్యే ముడి చమురు, ద్రవీకృత సహజ వాయువులో సుమారు ఐదవ వంతు ఈ హోర్ముజ్ జలసంధి గుండానే వెళుతుంది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య నెలకొన్న ఘర్షణల వల్ల ఇప్పటికే ఇక్కడ నౌకల రాకపోకలు గణనీయంగా తగ్గాయి. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పెరగడానికి, గ్లోబల్ సప్లై చైన్‌లో అంతరాయాలకు దారితీస్తోంది. ఇప్పటికే షిప్పింగ్ కంపెనీలు, బీమా సంస్థలు యుద్ధ ముప్పు కారణంగా ఈ మార్గంలో ప్రయాణించడానికి వెనుకాడుతున్నాయి.ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే.. ఇరాన్ తన ప్రాదేశిక జలాల గుండా వెళ్లే నౌకలపై పూర్తి స్థాయి నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. కొన్ని నివేదికల ప్రకారం, నౌకలు సురక్షిత ప్రయాణం కోసం భారీ మొత్తంలో ఫీజులు చెల్లించాల్సి వస్తోందని కూడా సమాచారం అందుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సమస్యను పరిష్కరించడానికి తన రాయబార బృందంతో చర్చలు జరుపుతున్నట్లు ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో, ఇరాన్ తీసుకున్న ఈ నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్యానికి ఎంతవరకు మేలు చేస్తుందో లేదా మరిన్ని ఉద్రిక్తతలకు దారితీస్తుందో వేచి చూడాలి.


## 'దీవాన' మ్యూజికల్ జర్నీ స్టార్ట్...



'శుభం' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవాన'. ఈ సినిమా నుంచి ఇప్పటికే వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పుడు తాజాగా మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. 'సంగీత ప్రయాణం ఇక్కడే మొదలవుతుంది.. ప్రేమ తొలి స్వరాలు మీ హృదయాన్ని తాకనివ్వండి.. దీవాన నుంచి ఫస్ట్ సింగిల్ 'ఇది ప్రేమ' మార్చి 24న విడుదల కాబోతున్నది' అని ప్రకటించారు. కాగా.. ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తున్న 'దీవాన' సినిమాను గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ సినిమా స్టోరీ పోస్టర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ రాగా.. ఇంటెన్స్ లవ్ స్టోరీగా వస్తున్న 'దీవాన' హర్షిత్ రెడ్డి కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా కానుంది.

# నీలా ఎవరూ ఉండలేరు!

అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్ ఇండియా సైంటిఫిక్ ఫాంటసీ చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. నాలుగైదు నెలల్లో ఈ సినిమా షూటింగ్ పూర్తి కానున్నట్లు సమాచారం. ఇప్పటికే దాదాపు 50 శాతానికిపైగా చిత్రీకరణ పూర్తయినప్పటికీ ఈ సినిమా తాలూకు ఎలాంటి ప్రచార చిత్రం బయటకు రాలేదు. దాంతో ఈ సినిమా టైటిల్ గురించి, బన్నీ పాత్ర గురించి సోషల్‌మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతున్నది. వీశీజఱవం ఈ సినిమాలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నది. తాజాగా దానికి బలం చేకూర్చేలా దర్శకుడు అట్లీ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. సింహం ముఖాన్ని రెండు భిన్న రంగుల్లో చూపిస్తూ ఆయన షేర్ చేసిన ఫొటో ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఇది అల్లు అర్జున్ డ్యూయల్ రోల్ గురించి ఇచ్చిన హింట్ అని అభిమానులు భావిస్తున్నారు. ఈ పోస్టర్‌కు 'నీలా ఎవరూ ఉండరు. అదే నీ శక్తి' అంటూ క్యాప్షన్‌ను జోడించారు దర్శకుడు అట్లీ. ఈ క్యాప్షన్ సైతం సినిమా కథపై మరింత ఆసక్తిని పెంచేలా ఉంది. రెండు సమాంతర ప్రపంచాల నేపథ్య కథాంశంతో భారీ గ్రాఫిక్స్ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అల్లు అర్జున్ పుట్టిన రోజైన ఏప్రిల్ 8న ఈ సినిమా టీజర్‌ను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.



## 'గాయపడ్డ సింహం'నికి కండిషన్స్ అప్లై

డిఫరెంట్ కంటెంట్‌తో ఎంటర్‌టైన్ చేస్తున్న తరుణ్ భాస్కర్, రైటర్- డైరెక్టర్ కశ్యప్ శ్రీనివాస్‌తో కలిసి 'గాయపడ్డ సింహం'తో అలరించబోతున్నారు. ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పిఓవి స్టోరీస్, జీ స్టూడియోస్ నిర్మిస్తుండగా.. మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్‌లో రిలీజ్ కానున్నట్లు ప్రకటించారు చిత్ర బృందం. దిల్ రాజు థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి, ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ..'ఈ సినిమా టీజర్ చాలా నచ్చింది. తర్వాత కాన్సెప్ట్ కూడా చెప్పారు. నాకు చాలా నచ్చింది. దీంతో ఈ సినిమాని ప్రపంచవ్యాప్తంగా మేము రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చాం. టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాని మా ఎస్విసి ద్వారా వరల్డ్ వైడ్ రిలీజ్ చేయబోతున్నాం. మే 1న ఈ సినిమా రిలీజ్ అవుతుందని అనౌన్స్ చేశాం. అయితే దానికి కూడా కండిషన్స్ అప్లై. ఎందుకంటే ఏప్రిల్ 30కి పెద్ది సినిమా ఆల్రెడీ అనౌన్స్ అయింది. ఆ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ ఉంటుంది. ఒకవేళ పెద్ది రిలీజ్ అయితే ఈ సినిమా పోస్ట్‌పోన్ అవుతుంది. మళ్ళీ మార్చుకునే వెసులుబాటు ఉంటుంది. అవసరమనుకుంటే ఒక వారం రోజులు వెనక్కి జరుపుకునే అవకాశం కూడా ఉంటుంది' అని తెలిపారు.






## ప్రత్యేక అతిథులతో ఫస్ట్ టైమ్ అడివి శేష్ డ్యాన్స్


బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్లతో అలరిస్తున్న అడివి శేష్ ఇప్పుడు కొత్త అవతార్‌లో డెకాయిట్'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇందులో శేష్ తొలిసారిగా మాస్, రగ్గడ్ పాత్రలో కనిపించనున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీలో అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నారు. షానియల్ డియో ఈ సినిమాతో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో కొనసాగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్స్, టీజర్, అలాగే మొదటి సాంగ్ 'రుబారు'.. అన్నీ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన పొందుతూ సినిమాపై భారీ అంచనాలు నెలకొల్పాయి. తాజాగా మేకర్స్ సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. డెకాయిట్ సెకండ్ సింగిల్ 'చిచ్చుబుడ్డి' మార్చి 28న రిలీజ్ కానుంది. ఇది అదిరిపోయే డాన్సింగ్ నెంబరు. ఈ పాట కోసం చార్ట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ఈ సాంగ్లో అడివి శేష్ డాన్సింగ్ మూమెంట్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా ఉండబోతుందని తెలిపారు. ఈ మూవీని ట్రూ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి రూపొందిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలకు కానుంది.




## ఒక్క గెటప్ కోసం 83 లుక్స్?

కొత్త దర్శకులతో పనిచేసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు సూపర్‌స్టార్ రజనీకాంత్. ప్రస్తుతం ఆయన 'జైలర్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం ఆగస్ట్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఆ తర్వాత కమల్‌హాసన్ నిర్మాణ సంస్థలో కమల్‌తో కలిసి మల్టీస్టారర్ చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు తలైవా. దీనితోపాటు శివకార్తికేయన్ 'డాన్'ఫేం శిబి చక్రవర్తి దర్శకత్వంలో కూడా రజనీకాంత్ ఓ సినిమా చేయనున్నారు. వీశీజఱవం ఈ రెండు సినిమాలూ ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. అయితే.. దర్శకుడు సిబిచక్రవర్తి మాత్రం కాస్త స్పీడ్ మీదే ఉన్నాడు. 'జైలర్ 2' షూట్ పూర్తవ్వగానే.. తన సినిమాను పట్టాలెక్కించాలనే కృతనిశ్చయంతో ఉన్నారాయన. తాను చేయబోయే సినిమాలో రజనీకాంత్ గెటప్ చాలా కీలకం. అందుకే.. ఆ గెటప్ కోసం 83 లుక్స్‌ని డిజైన్ చేయించారట శిబిచక్రవర్తి. వాటిలో మూడు ఫైనల్ చేసి, ఆ మూడింటినీ రజనీకాంత్‌కు ప్రజెంట్ చేశారట. వాటిలో ఒకదాన్ని రజనీ ఫైనల్ చేయాలి. ఒక స్టార్ కోసం ఇంత విస్తృత స్థాయిలో లుక్ ఎక్స్‌పెరిమెంటేషన్ జరగడం భారతీయ సినీ చరిత్రలోనే అరుదైన విషయంగా చెప్పుకుంటున్నారు. దీనిపై తలైవా అభిమానుల్లో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 75ఏండ్ల రజనీపై ఇలాంటి ప్రయోగాలు కరెక్ట్ కాదంటూ కొందరు ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## ఇంద్రగంటి దర్శకత్వంలో రోషన్?



టాలీవుడ్ యువ నటుడు రోషన్ మేక వరుస సినిమాలను ఓకే చేస్తూ జెట్ స్పీడ్‌లో ముందుకు వెళ్తున్నాడు. కొంతకాలం క్రితమే ఈయన నటించిన 'ఛాంపియన్' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ప్రేక్షకులను అలరించడంలో విఫలం అయింది. ఇప్పటికే రోషన్, శైలేష్ కొలను దర్శకత్వంలో ఓ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. తాజాగా మరో లవ్ స్టోరీకి కూడా ఈ యువ నటుడు ఓకే చెప్పినట్లు సమాచారం. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో రోషన్ ఓ సినిమా చేయనున్నట్లు తెలుస్తోంది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com